03 . 11. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

సోమవారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 154 , పేజీలు : 12 వెల:రూ.5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



జూబ్లీహిల్స్ నియోజకవర్గం రెహమత్ నగర్ డివిజన్ లో మంత్రి పొంగులేటి విస్తృత పాదయాత్ర

గల్లీల్లోకి వెళ్లి ప్రజలను పలకరించి ఓట్లు అభ్యర్థిస్తున్న మంత్రి పొంగులేటి

చిరు వ్యాపారులు, షాపుల యజమానుల వద్దకు వెళ్లి ఓట్లు అడిగిన మంత్రి పొంగులేటి

పాదయాత్రలో మంత్రి పొంగులేటికి అడుగడుగునా ప్రజల నీరాజనం

పాదయాత్రలో మంత్రి పొంగులేటి వెనక భారీగా అనుసరిస్తున్న కార్యకర్తలు ప్రజలు

ఆదివారం ఉదయం 8:30 నుంచి శ్రీరామ్ నగర్ , సంధ్యనగర్, కార్మిక నగర్, వినాయక నగర్, ఎస్ పి ఆర్ హిల్స్ లో మంత్రి పొంగులేటి పాదయాత్ర

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:



## ప్రతిపక్షాల 'జూటా' ప్రచారం

# నమ్మొద్దు

- ఉప ఎన్నికల కోసమే ఈ బురద జల్లే రాజకీయం
- బీఆర్ఎస్, బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పండి
- జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:

హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న 'జూటా' ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసమే మాపై బురద జల్లే రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పాలని

# ప్రపంచకప్ మనదే.. చరిత్ర సృష్టించిన భారత అమ్మాయిలు




ముంబయి, వెలుతురు నవంబర్ 02:

భారత మహిళల క్రికెట్‌లో సువర్ణాధ్యాయం లిఖితమైంది. ఎన్నో ఏళ్ల నిరీక్షణకు ఫలితం దక్కింది. తొలిసారి టీమ్ఇండియా ప్రపంచకప్‌ను ఒడిసిపట్టుకుంది. అత్యంత ఆసక్తిగా జరిగిన మహిళల ప్రపంచకప్ ఫైనల్‌లో భారత జట్టు అదరగొట్టింది. దక్షిణాఫ్రికాను 52 పరుగుల



తేడాతో చిత్తుచేసింది. దీంతో మైదానంలోని ఆటగాళ్లతో పాటు, టీవీ, మొబైల్ తెరలకు అతుక్కుపోయిన అభిమానుల ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఈ ఉద్విగ్న క్షణం కోసం ఏళ్లతరబడి ఎదురుచూసిన భారతావని ఒక్కసారిగా పులకించిపోయింది. సెమీస్‌లో సూపర్ విక్టరీతో ఫైనల్‌లో



## నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు, కాపులు ఐక్యం..

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులు..

మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనం..

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:

మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనం సమావేశంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ నేతలు

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ సత్తా చాటాలి

## కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి జూపల్లి దిశా నిర్దేశం

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:



జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఎర్రగడ్డ డివిజన్ లో ఓ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, డివిజన్ , బూత్ ఇంచార్జ్ లో సమావేశంలో మంత్రి పాల్గొని, దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ లు, డివిజన్, బూత్ లెవెల్ ఇంచార్జ్ లు సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రతీ ఓటరును కలుస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు.

# పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?

- మేం కట్టాం, మీరు కూలుస్తున్నారు
- నన్ను దాటి బుల్డోజర్ వెళ్లాలన్న రాహుల్ ఇప్పుడు ఎందుకు మాట్లాడరు? అంటూ నిలదీత
- 500 రోజుల్లో కేసీఆర్ సర్కార్ తిరిగి వస్తుంది, బాధితులకు న్యాయం చేస్తుందని హామీ
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ ఫైర్




హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇళ్ల కూల్చివేతలకు పాల్పడుతోందని, ఈ అన్యాయంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎందుకు మౌనంగా ఉన్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ప్రశ్నించారు. ఆదివారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లలో తనను దాటి

## ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

- సీఎంఎస్-03 ఉపగ్రహ ప్రయోగం గ్రాండ్ సక్సెస్
- శ్రీహరికోట నుంచి విజయవంతంగా దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్
- నేవీ కమ్యూనికేషన్, సముద్ర నిఘా సామర్థ్యాలు మరింత బలోపేతం

హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:



భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) మరో భారీ విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. భారత నేవీ కోసం ప్రత్యేకంగా రూపొందించిన అత్యాధునిక కమ్యూనికేషన్ ఉపగ్రహం CMS-03ను విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్



## దమ్ముంటే ఆ పథకం ఆపండి...

సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్

సన్నబియ్యం పథకం కేంద్ర ప్రభుత్వానిదేనని స్పష్టం

మజ్లిస్ ఓట్ల కోసమే బీజేపీపై కాంగ్రెస్ తప్పుడు ప్రచారం

ఓటర్లను బెదిరిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు

రాష్ట్రానిది కేవలం ఉచిత బస్సు పథకం మాత్రమేనని వ్యాఖ్య

**With Gratitude and a Renewed Commitment**





**Elections are inherently competitive, but once concluded, we reunite as a single family dedicated to our club's welfare.**

**"I have faithfully executed my duties as your Treasurer.As I now take on the role of Vice President, I ask for your trust and your support as I continue to serve."**

**The well-being of our members is my foremost responsibility. This responsibility is now greater, reflecting the aspirations and challenges we face. I am certain that with the wise counsel of our senior journalists, we will navigate these challenges successfully.**

**I wish to express my profound gratitude to every member who supported me and my panel, contributing to our success in this election and in the past.**

Yours sincerely,

PRESS Club HYDERABAD

**A. RAJESH**

**VICE PRESIDENT, HYDERABAD PRESS CLUB**

**9391016666**

# ప్రతిపక్షాల 'జూటా' ప్రచారం నమ్మొద్దు

విజ్ఞప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ, ఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాటలు కోటలు దాటాయి తప్ప క్షేత్రస్థాయిలో నిజంగా ప్రజలకు ఒరిగిందేం లేదన్నారు. ఆ తప్పులను మా ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్దుతుందన్నారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న కృషిని వివరించారు. ఓవైపు బీఆర్ఎస్ పాలనలో గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే... మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు వస్తుంటే కొందరు ప్రతిపక్ష నేతలు తట్టుకోలేక మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ 20 నెలల వ్యవధిలోనే రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఇదే మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని భరోసా ఇచ్చారు. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపబోమని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం పాటు పడే ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు, కాపులు ఐక్యం..


శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్ , ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి,సత్తు మల్లేష్ ,ఇతర ముఖ్య నేతలు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులు.. నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు, కాపులు ఐక్యం.. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనం ద్వారా కాంగ్రెస్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతు తెలిపినందుకు ధన్యవాదాలు దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా కుల సర్వే నిర్వహించి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయడానికి చట్ట పరంగా న్యాయ పరంగా ముందుకు పోతున్నాం. బలహీన వర్గాలు ఐక్యంగా దీనిని సాధించుకోవాలి.. నవీన్ యాదవ్ మన బలహీన వర్గాల బిడ్డ.. 22 నెలల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్న బలహీన వర్గాల సంక్షేమానికి నిధులు కేటాయించి ముందుకు పోతున్నాం.. కోకాపేట లో మున్నూరు కాపు భవనం నిర్మాణం పూర్తి చేస్తాం.. హైదరాబాద్ కి మొదటి పౌరురాలు జీహెచ్ ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి మన మున్నూరు కాపు బిడ్డ.. రైతులకు ప్రభుత్వం అన్ని రకాలుగా అండగా ఉంటుంది.. ఈ సమావేశం తరువాత మీరంతా ఎక్కడికి వెళ్లినా జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని చెప్పాలి.. నవీన్ యాదవ్ గెలుస్తున్నారు అని మీ ఆశీర్వదించాలి.. విద్యార్థి దశ నుండి రాజకీయాల్లోకి వచ్చా.. మురళీధర్ రావు కమిషన్ నుండి పోరాటాలు చేస్తూ వచ్చాం.. నవీన్ యాదవ్ ఉన్నత విద్యావంతుడు స్థానికుడు ఆయన ను ఆశీర్వదించి గెలిపించాలి జూబ్లీహిల్స్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.. కంటోన్మెంట్ మాదిరి జూబ్లీహిల్స్ లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.. అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చెప్తున్నాయి.. యూసుఫ్ గూడా డివిజన్ లో ప్రజల స్పందన చూస్తే చాలా సంతోషంగా ఉన్నారు.. రేషన్ కార్డులు వచ్చాయి..సన్న బియ్యం వస్తున్నాయి.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పండి.. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న గారు మున్నూరు కాపు సత్రం కడితే.. ఆ సభ్యుడి కన్నా ఎక్కువగా అండగా నిలబడిన. మన బలహీన వర్గాల బిడ్డకు అవకాశం వచ్చింది.. మనమంతా ఐక్యంగా ఉండి గెలిపించుకోవాలి రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపెడతాం..

# పేదల ఇళ్ల కూల్చివేతపై రాహుల్ గాంధీ మౌనం ఎందుకు?

బుల్డోజర్లు వెళ్లాలని సవాల్ విసిరిన రాహుల్ గాంధీ, తెలంగాణలో జరుగుతున్న అన్యాయాలను ఎందుకు పట్టించుకోవడం లేదని నిలదీశారు. హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (హైడ్రా) చేపడుతున్న కూల్చివేతలపై కేటీఆర్ ఒక ప్రత్యేక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గతంలో ఢిల్లీలో మాట్లాడిన పాత వీడియో క్లిప్‌ను ప్రదర్శించారు. "ధనికులకు ఒక న్యాయం, పేదలకు మరో న్యాయం" అనే నినాదంతో ఈ ప్రజెంటేషన్ సాగింది. ప్రభుత్వ చర్యల వల్ల నష్టపోయిన పలువురు బాధితులు కూడా ఈ సమావేశంలో తమ గోడును వెళ్లబోసుకున్నారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం రాజధానిలో అరాచకం సృష్టిస్తోందని, దీనివల్ల ఎంతోమంది నిరాశ్రయులవుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ధనికులను వదిలేసి, పేదలపైనే ప్రతాపం చూపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. చెరువులను కబ్జా చేసి ఓ రెవెన్యూ మంత్రి ఇల్లు కట్టుకున్నారని, హిమాయత్ సాగర్ సమీపంలో మరో మంత్రి వివేక్ నిర్మాణాలు చేపట్టారని ఆరోపించారు. దుర్గం చెరువు ఎఫ్‌టీఎల్‌లో సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు కట్టుకున్నా హైడ్రా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదని అన్నారు. "పేదలు కోర్టుకు వెళ్లే సమయం కూడా ఇవ్వకుండా ఇళ్లు కూల్చేస్తున్నారు. కానీ, సీఎం సోదరుడికి మాత్రం కోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకునే అవకాశం కల్పించారు. ఇదేనా మీ న్యాయం?" అని కేటీఆర్ ప్రశ్నించారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చెరువు మధ్యలో ఇల్లు కట్టినా నోటీసులు ఇచ్చే ధైర్యం కూడా హైడ్రాకు లేదని ఆయన ఎద్దేవా చేశారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణాలు జరిగాయని కేటీఆర్ గుర్తుచేశారు. "హైదరాబాద్‌లోనే లక్ష డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టించాం. వైట్‌హౌస్‌తో పోటీపడేలా సచివాలయం నిర్మించాం. దేశంలోనే అతిపెద్ద పోలీస్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేశాం. 42 ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ప్రతి జిల్లాలో కలెక్టరేట్లు, భారీ సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేశాం. కానీ, ఈ రెండేళ్లలో రేవంత్ రెడ్డి సర్కార్ చేసింది కేవలం కూల్చివేతలే" అని ఆయన దుయ్యబట్టారు. కూల్చివేతల సందర్భంగా ఒక గర్భిణిని తోసేశారని, మూడు సంవత్సరాల చిన్నారి ఆకలితో అలమటించిందని చెబుతూ సంబంధిత ఫొటోలు, వీడియోలను ప్రదర్శించారు. ఇంకో 500 రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక బాధితులందరికీ తప్పకుండా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# ఇస్రో ఖాతాలో బాహుబలి విజయం...

సెంటర్ నుంచి బాహుబలి రాకెట్ LVM3-M5 ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి



పంపారు. నిర్ణీత సమయానికి నింగిలోకి దూసుకెళ్లిన LVM3-M5 రాకెట్, CMS-03 ఉపగ్రహాన్ని కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. అనంతరం రాకెట్ నుంచి ఉపగ్రహం విజయవంతంగా విడిపోయిందని ఇస్రో శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ ప్రయోగం సంపూర్ణ విజయం సాధించిందని, ఇంజెక్షన్ ప్రక్రియ కచ్చితంగా జరిగిందని వారు తెలిపారు. GSAT-7Rగా కూడా పిలిచే ఈ CMS-03 ఉపగ్రహం, భారత నావికాదళానికి ఇప్పటివరకు ఉన్నవాటిలో అత్యంత ఆధునికమైనది. ఇది నేవీ యొక్క అంతరిక్ష ఆధారిత కమ్యూనికేషన్ వ్యవస్థను, సముద్ర జలాలపై నిఘా సామర్థ్యాన్ని గణనీయంగా బలోపేతం చేయనుంది. నావికాదళం కార్యాచరణ అవసరాలకు తగినట్లుగా పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో అనేక అత్యాధునిక భాగాలను ఇందులో అమర్చారు. సుమారు 4,400 కిలోల బరువున్న ఈ శాటిలైట్, భారతదేశం ప్రయోగించిన కమ్యూనికేషన్ ఉపగ్రహాలలో అత్యంత బరువైనది కావడం విశేషం. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో దేశ రక్షణ వ్యవస్థలో మరో కీలక ముందడుగు పడినట్లయింది.

# దమ్ముంటే ఆ పథకం ఆపండి...

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. సన్నబియ్యం పథకాన్ని ఆపేస్తామని ముఖ్యమంత్రి ప్రజలను భయపెడుతున్నారని, దమ్ముంటే ఆ పథకాన్ని ఆపి చూడాలని సవాల్ విసిరారు. హైదరాబాద్‌లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. "సన్నబియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా అమలు చేస్తున్న ఉచిత బియ్యం పథకంలో భాగం. ఈ పథకంలో కేంద్రం కిలో బియ్యానికి రూ.42 భరిస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నది కేవలం రూ.15 మాత్రమే. ఈ వాస్తవాన్ని దాచిపెట్టి, పథకాన్ని ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళిని ఉల్లంఘించడమే" అని స్పష్టం చేశారు. ఓటు వేయకపోతే పథకాలు ఆపేస్తామని బెదిరించడంపై ఇప్పటికే బీజేపీ తరపున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో మజ్లిస్ ఓట్లను దక్కించుకోవడానికే కాంగ్రెస్ పార్టీ బీజేపీపై విమర్శలు చేస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సొంతంగా అమలు చేస్తున్న ఏకైక పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మాత్రమేనని ఆయన ఎద్దేవా చేశారు. సీఎం హోదాలో ఉన్న వ్యక్తి ప్రజలను బెదిరించేలా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. కిషన్ రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలతో ఉప ఎన్నికల ప్రచారం మరింత వేడెక్కింది.

# మధుమేహం నియంత్రణలో ఉంచుకోవాలి

**- లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త**

**- తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ప్రారంభం**





**తూప్రాన్ వెలుతురు నవంబర్ 02:**

తూప్రాన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ పరీక్షా శిబిరం ఆదివారం ఉదయం లాంఛనంగా ప్రారంభమైంది. లయన్స్ క్లబ్ అధ్యక్షులు, నాచారం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ లయన్ పల్లెర్ల రవీందర్ గుప్త శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ, "మధుమేహం మన ఆరోగ్యానికి సైలెంట్ కిల్లర్ లాంటిదే. దానిని క్రమం తప్పకుండా పరీక్షించుకోవడం, నియంత్రణలో ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత" అన్నారు. సుష్మా హాస్పిటల్ ఆవరణలో ప్రతి రోజు సాధారణ షుగర్ స్క్రీనింగ్ క్యాంప్ కొనసాగుతుండగా, ప్రతి ఆదివారం ప్రత్యేక "మేఘా క్యాంప్" నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ, "మధుమేహం అనేది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అధికంగా ఉండే వ్యాధి. ఇది శరీరం తగినంత ఇన్సులిన్ ఉత్పత్తి చేయకపోవడం లేదా దానిని సరిగా వినియోగించకపోవడం వల్ల ఏర్పడుతుంది" అని వివరించారు. డాక్టర్ ప్రదీప్ సింహ మాట్లాడుతూ, "అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, అకస్మాత్తుగా బరువు తగ్గడం, అలసట వంటి లక్షణాలు మధుమేహ సూచనలు కావచ్చు. గ్లూకోజ్ మన కండరాలకు ప్రధాన ఇంధనం" అని అన్నారు. లయన్ లేడీ డాక్టర్ సుష్మాదేవి మాట్లాడుతూ, "ఇన్సులిన్ హార్మోన్ మనం తీసుకునే ఆహారంలోని గ్లూకోజ్‌ను కణాలలోకి చేర్చడానికి సహాయపడుతుంది. అందువల్ల దాని సక్రమ ఉత్పత్తి అత్యంత కీలకం" అన్నారు. లయన్ డాక్టర్ జానకిరామ్ సి.ఆర్ మాట్లాడుతూ, "మధుమేహం కనిపించని వ్యాధి అయినా దాని ప్రభావం విస్తారమైనది. మానసిక ప్రశాంతత, వ్యాయామం, సమయపాలన ద్వారా దీనిని నియంత్రించవచ్చు. ఉచిత షుగర్ స్క్రీనింగ్ ద్వారా ప్రజలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి" అని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్ మహమ్మద్ హమ్మద్, లయన్ డాక్టర్ అప్సర్ భాయ్, లయన్ తాడూరు కృష్ణా రెడ్డి, లయన్ జగ్గన్నగారి దామోదర్ రెడ్డి, డాక్టర్ సింధు, కొక్కొండ లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జహీరాబాద్‌లో ఘనంగా AIITA 2025-28 విధాన ప్రణాళిక సభ

**ఉపాధ్యాయులు విధాన అమలుకు ప్రమాణ స్వీకారం...**





**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 02 :**

ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (AIITA) సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో 2025-28 సంవత్సరాల విధాన ప్రణాళిక సభ సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ లతీఫ్ రోడ్‌లోని ఇస్లామిక్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు.ఐఈ కార్యక్రమానికి ఏఐఐటీఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు మీర్ ముమ్తాజ్ అలీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ్మద్ అబ్దుల్ ముజీబ్, జిల్లా అధ్యక్షుడు మొయిజుద్దీన్, జెఐహెచ్ జిల్లా అధ్యక్షుడు నజిముద్దీన్ గౌరీ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు. రాష్ట్ర, జిల్లా స్థాయి పురుష మరియు మహిళా సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమం ఖురాన్ పారాయణంతో ప్రారంభమైంది. అనంతరం రాష్ట్ర, జిల్లా నాయకులు ముహమ్మద్ మొయినుద్దీన్, సయ్యద్ అజరుద్దీన్, మహ్మూద్ అలీ, సుహైల్ మిన్హాజ్ ఖాద్రీ నిజామీ, మహమ్మద్ సిరాజ్ అహ్మద్, మహమ్మద్ మొహ్సిన్, సయ్యద్ అజరుద్దీన్ (ఫైనాన్స్ సెక్రటరీ తెలంగాణ) తదితరులు ప్రసంగించారు. కార్యక్రమ కన్వీనర్‌గా జిల్లా కార్యదర్శి ఖాజా నిజాముద్దీన్ బాధ్యతలు నిర్వర్తించారు. జహీరాబాద్ యూనిట్ అధ్యక్షుడు మహమ్మద్ ఇమ్రాన్ అహ్మద్ ఖాన్, యూనిట్ కార్యదర్శి సయ్యద్ హఫీజ్ అలీ, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి అబ్దుల్ మజీద్ కార్యక్రమాన్ని సమన్వయపరిచారు. కార్యక్రమం ముగింపులో ఉపాధ్యాయులు 2025-28 విధాన ప్రణాళికను తమ తమ పాఠశాలల్లో కచ్చితంగా అమలు చేస్తామని ప్రమాణం చేశారు.

# జహీరాబాద్‌లో విశ్రాంత ఉద్యోగుల సమస్యలపై సమావేశం

**- నవంబర్ 7న ఇందిరా పార్క్ వద్ద ధర్నా కార్యక్రమం**

**- సమావేశంలో గోడపత్రిక ఆవిష్కరించిన సంఘ అధ్యక్షులు గడ్డం జనార్దన్**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 02:**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ శాఖ తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం రోజున సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి సంఘ అధ్యక్షులు గడ్డం జనార్దన్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో గోడపత్రికను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం జనార్దన్ మాట్లాడుతూ, విశ్రాంత ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. ముఖ్యంగా డీఏ బకాయిలు, పీఆర్సీ అమలు, హెల్త్ కార్డుల జారీ వంటి అంశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విశ్రాంత ఉద్యోగుల హక్కుల సాధన కోసం రాబోయే నవంబర్ 7వ తేదీ శుక్రవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు హైదరాబాదు ఇందిరా పార్క్ వద్ద నిరసన దీక్షా ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల విశ్రాంత ఉద్యోగులు ఈ కార్యక్రమంలో ఐక్యంగా పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నారాయణ రెడ్డి, బస్వరాజు, రాజేందర్ రావు, కౌలస్ ప్రభాకర్, అజీమ్, కౌలస్ రాజేశేఖర్, నర్సింగ్ రావు, యాకూబ్ అలీ, మహబూబ్ గౌరీ, సైపుద్దీన్, రమేష్ బాబు, దుర్గయ్య, మల్లేశం, రాందాస్, బాగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగ సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ నవంబర్ 02 :**

సంగారెడ్డి జిల్లా :- ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి. ఓంప్రకాష్ గారిని నారాయణఖేడ్ పట్టణం కారస్ గుత్తి రోడ్ నూతనంగా ప్రారంభించిన ఆర్ బి హాస్పిటల్ యాజమాన్యం డాక్టర్ రమేష్ , డాక్టర్ బాబులాల్, సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో నవీన్ పాల్గొన్నారు.

# తూప్రాన్ లో నవంబర్ 4న ఉమ్మడి మెదక్ జిల్లా కో-కో సీనియర్ సెలెక్షన్స్

**తూప్రాన్, వెలుతురు నవంబర్ 2:**

ఉమ్మడి మెదక్ జిల్లా కో-కో అసోసియేషన్ ఆధ్వర్యంలో మేన్స్ అండ్ ఉమెన్స్ విభాగాల రెండింటికీ ఈ సెలెక్షన్లు నిర్వహించబడనున్నాయి. సీనియర్ విభాగం ఎంపిక పోటీలు నవంబర్ 4వ తేదీన తూప్రాన్ టోల్‌గేట్ సమీపంలోని తెలంగాణ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీ ఆవరణలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు శ్రీ ఎస్.హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ లు తెలిపారు. ఇందులో ఎంపిక కాబడిన క్రీడాకారులు నవంబర్ 7వ తేదీ నుండి పెద్దపల్లి జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి కో-కో పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు. ఇతర వివరాలకు 99637 70406, 95538 10943 నంబర్లను సంప్రదించవచ్చు అని వారు తెలిపారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ ధర్నా



**బొల్లారం వెలుతురు నవంబర్ 02:**

రాష్ట్ర భారతీయ జనతా పార్టీ (బీజేపీ) మరియు సంగారెడ్డి జిల్లా బీజేపీ పార్టీల పిలుపుమేరకు ఆదివారం బొల్లారం మున్సిపాలిటీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో రేవంత్ రెడ్డి భారతదేశ సైన్యం మరియు ఆపరేషన్ సింధూర్ గురించి చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ బొల్లారం మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు కె.జె.ఆర్. ఆనంద్ కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చెపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులురవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారీ, అఖిల్, యోగేశ్వర్, శివ,అరుణ్, బన్నీ, సమీర్,అంబుజ్ మరియు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గడ్డపై ఎగురేది కాంగ్రెస్ జెండానే

**- కాంగ్రెస్ నాయకులు పవార్ శ్రీనివాస్ నాయక్**



**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 02:**

2023 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన కొద్ది నెలల వ్యవధిలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, గ్యారెంటీలను అమలు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి బాటలు వేస్తుందని అల్ ఇండియా బంజారా సేవ సంఘ్ జిల్లా అధ్యక్షుడు, కాంగ్రెస్ నాయకులు పవార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఖాయం అని, ఈ నెల 11 వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అధిక ఓట్లు రావడం ఖాయమని అన్నారు.

# సొంత ఖర్చులతో గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేసిన యువ నాయకుడు

## జాతీయ రహదారి నెంబర్.65 పై మద్రి గ్రామ సూచిక బోర్డు...

**జహీరాబాద్ వెలుతురు నవంబర్ 02:**

జాతీయ రహదారి నెం 65 కి అనుకోని ఉన్న మద్రి గ్రామానికి వెళ్ళేక్రమంలో జాతీయ రహదారికి సబ్ రోడ్డుగా ఉన్న మద్రి గ్రామ రోడ్డుపై సూచిక బోర్డు లేకపోవడాన్ని గ్రహించిన మద్రి గ్రామానికి చెందిన యువ నాయకులు రాజశేఖర్ తన సొంత ఖర్చులతో రాయిపల్లి-మద్రి గ్రామ శివారు పక్కన గల నారింజ వాగుకు అనుకోని ఉన్న గ్రామ రోడ్డు పక్కన గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేయించి ప్రయాణికులు సులువుగా




వెళ్లేందుకు అనువుగా అమర్చారు. గతంలో ఎల్ అండ్ టి వారి ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు నిర్మాణం జరిగినప్పుడు కూడా బోర్డును ఏర్పాటు చేయకపోవడంతో అప్పుడు కూడా తన సొంత నిధులతో గ్రామ సూచిక బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని యువ నాయకులు రాజశేఖర్ అన్నారు.

# కమ్మ జాతి వైభవానికి ప్రతీక పూజ్యులు ఎన్టీఆర్

**- ఆత్మ గౌరవానికి పౌరుషానికి చిరునామా కమ్మ జాతి**

**- కుత్బుల్లాపూర్ లో కమ్మ సేవా సమితి ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న మంత్రి తుమ్మల**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
కమ్మ జాతి వైభవానికి ప్రతీకగా పూజ్యులు ఎన్టీఆర్ నిలిచారని మంత్రి తుమ్మల గర్వంగా ప్రకటించారు. ఆదివారం కుతుబుల్లాపూర్ నియోజక వర్గ పరిధిలో కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల మాట్లాడుతూ వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న కమ్మ జాతి నేడు ప్రపంచ వ్యాప్తంగా ఐటీ రంగం విద్యా వైద్యం వ్యాపార రంగంలో బలమైన ముద్ర వేశామని ,సొంత కులంతో పాటు తోటి కులాలను అభివృద్ధి బాట పట్టించిన చరిత్ర కమ్మ జాతి సొంతమని వెల్లడించారు. ఆత్మ గౌరవానికి పౌరుషానికి కేరాఫ్ గా కమ్మ జాతి నిలిచిందని ,ముందు తరాలకు ఆదర్శంగా ఉండేలా కమ్మ జాతి వైభవం దేదీప్యమానం గా వెలగాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆకాంక్షించారు.



బీజేపీ పార్టీకి ఎంఐఎం బీ-టీం!
ఎంఐఎం మీద సంచలన ఆరోపణలు చేసిన మాజీ మంత్రి షబ్బీర్ అలీ
బీహార్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఎంఐఎం బీ-టీం లాగా పనిచేస్తుంది అంటూ ఆరోపించిన షబ్బీర్ అలీ
బీహార్ ఎన్నికల్లో ముస్లింలు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పోటీ చేసి సెక్యులర్ ఓట్లు చీల్చి బీజేపీకి సహాయం చేస్తుంది. ఈసారి ఎంఐఎం పార్టీకి కనీసం డిపాజిట్లు కూడా రావు అని విరుచుకుపడ్డ షబ్బీర్ అలీ
**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**

# కాలేజీల బంద్ కు మద్దతు ప్రకటించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**



పెండింగ్ లో ఉన్న ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య ఇచ్చిన కాలేజీల బంద్ కు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ కళాశాలలకు రావాల్సిన ఫీజు రీయంబర్స్ మెంట్ అడిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేస్తామంటూ కాలేజీలను బ్లాక్ మెయిల్ చేయడం సిగ్గుచేటనీ అన్నారు. పేద,బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువు కోవాలనే ఉద్దేశం రాష్ట్ర ప్రభుత్వానికి లేదా అని మేము ప్రశ్నిస్తున్నాం. వేల కోట్ల రూపాయలు కాంట్రాక్టర్లకు దోచి పెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యార్థుల పట్ల మాత్రం కఠిన వైఖరి అవలంభిస్తుందన్నారు.

# రాజకీయంగా బీసీలను అణచివేస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

**- మాజీ మంత్రి బీసీ బిడ్డ జోగి రమేష్ అరెస్ట్ అక్రమం**

**- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి లింగంగౌడ్**

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
లేని లిక్కర్ స్కాములు సృష్టించి బీసీ బిడ్డలని రాజకీయంగా అణచివేయాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నాడని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కల్తీ మద్యం తయారు చేస్తూ వేరే వాళ్ళు దొరికితే ఆ యొక్క నేరాన్ని దురుద్దేశంతోనే కావాలనే బీసీ బిడ్డ అయిన మాజీ మంత్రి జోగి రమేష్ కు అంటకడుతూ కల్తీ మద్యం కేసులో ఆయన పాత్ర ఉందని అరెస్ట్ చేయడం సరికాదన్నారు. బీసీ లను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం పనిచేస్తుందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయనపై పెట్టిన కేసులన్ని వెనక్కి తీసుకోవాలని లేకపోతే బీసీల ద్రోహిగా చంద్రబాబు నాయుడు ను చూడాల్సి వస్తుంది.

# ఎల్.హెచ్.పిఎస్ కోశాధికారిగా పవన్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక...

**- లంబాడి హక్కుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా :**



**వెలుతురు, కల్వకుర్తి నవంబర్ 02 :**
లంబాడి హక్కుల పోరాట సమితి చారకొండ మండలం కమిటీ కోశాధి కారిగా కొర్ర పవన్ నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా రామావత్ సాయి నాయక్, ప్రధాన కార్యదర్శిగా నేనా వత్ సారిరామ్ నాయక్ ఎన్నికయ్యారు. ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరి గిన సమావేశమైన ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. వీరితోపాటు 4 మంది ఉపాధ్య క్షులు, కార్యదర్శులు ఇతర కార్యవర్గ స భ్యులుగా ఎన్నికయ్యా రు. రాష్ట్ర కమిటీ నాయకులు.. నూ తనంగా ఎన్నికైన కోశా ధికారి కొర్ర పవన్ నాయక్ తో పాటు, ప లువురిని సత్కరించి అభినందనలు తెలి పారు. అనంతరం పవన్ నాయక్ మాట్లా డుతు..తనపై నమ్మకం ఉంచి కోశాధికా రిగా ఎన్నుకున్న జిల్లా కమిటీ సభ్యులకు ఈ సంద ర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. లంబాడి హక్కుల సమస్యల పరిష్కారా నికి శక్తివంచనలేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మా జీ ఎంపీటీసి నృపాల్ నాయక్, మాజీ సర్పంచ్ ప్రశాంత్ నాయక్, జిల్లా కమిటీ, మండల నాయకులు, తదితరులు పా ల్గొన్నారు.

# సమాజం ఆర్ఎస్ఎస్ ను ఆమోదించింది, వ్యక్తులు నిషేధింపలేరు...

**జబల్పూర్ లో కార్యకారిణి సమావేశాల సందర్భంగా దత్తాత్రేయ హెూసబలే**

**జబల్పూర్ వెలుతురు నవంబర్ 02:**
“దేశ ఐక్యత, భద్రత, సంస్కృతి, అభివృద్ధి కోసం పనిచేసే సంస్థగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను సమాజం అంగీకరించింది. కొంతమంది నాయకులు కోరుకున్నట్లుగా దీనిని నిషేధించలేరు” అని ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హెూసబలే స్పష్టం చేశారు. దేశంలో ఆర్ఎస్ఎస్ ను నిషేధించాలని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేసిన పిలుపుకు ప్రతిస్పందిస్తూ, దేశం ఐక్యత, భద్రత, సంస్కృతి, అభివృద్ధి కోసం పనిచేసే సంస్థగా సంఘ్ ను మొత్తం సమాజం గుర్తిస్తుందని చెప్పారు. మూడు రోజుల ఆర్ఎస్ఎస్ జాతీయ కార్యకారిణి సమావేశాల ముగింపు రోజున శనివారం జబల్పూర్ (మధ్యప్రదేశ్)లో విలేకరులతో మాట్లాడుతూ, గతంలో మూడు సార్లు, ఆర్ఎస్ఎస్ ను నిషేధించారని, కానీ తరువాత ఏమి జరిగిందో అందరికీ తెలుసని గుర్తు చేశారు. అలాంటి డిమాండ్ చేసే ముందు, రాజకీయ నాయకులు గత అనుభవాల నుండి పాఠాలు నేర్చుకోవాలని ఆయన హితవు చెప్పారు.

శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా, కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు దేశంలో ఆర్ఎస్ఎస్ ను నిషేధించాలని పునరుద్ఘాటిస్తూ సర్దార్ పటేల్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాల్లో ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొనడాన్ని నిషేధించారని పేర్కొన్నారు.

2014 తర్వాత ఆర్ఎస్ఎస్- బిజెపి సంబంధాలలో మారుతున్న గతిశీలత గురించి ప్రశ్నించినప్పుడు, “ఆర్ఎస్ఎస్, బిజెపి మధ్య సంబంధాల అంశంపై మా వైఖరిని మేము ప్రకటించాము. గత 50 సంవత్సరాలలో బహుశా 50,000 సార్లు. సంఘ్ స్వయంసేవకులు ప్రతి పార్టీలో ఉన్నారు, కానీ వారి సంఖ్య బిజెపిలో ఎక్కువగా ఉంది. ఎందుకంటే ఇతర పార్టీల మాదిరిగా కాకుండా, బిజెపి తన వర్గంలోకి సంఘ స్వయంసేవకుల ప్రవేశాన్ని పరిమితం చేయదు” అని తెలిపారు. “ఆర్ఎస్ఎస్ అనేది ప్రజల సంస్థ, అది ఎవరు అధికారంలో ఉన్నారనే దానితో సంబంధం లేకుండా. ప్రభుత్వంలోని వ్యక్తులతో సమకాలీన జాతీయ, సామాజిక సమస్యలను లేవనెత్తుతూనే ఉంది. స్వయంసేవకుల కోసం తలుపులు మూసి ఉంచాలా లేదా తెరవాలా అనేది నిర్ణయించుకోవడం మరొక వైపు ఆయా పార్టీల ఇష్టం. దేశ మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ స్వయంసేవక్ కాదు. కానీ మాకు ఆయనతో మంచి సంబంధాలు ఉన్నాయి, అందుకే ఆయన నాగ్పూర్లో



జరిగిన మా కార్యక్రమానికి హాజరయ్యారు” అని గుర్తు చేశారు.

“కానీ స్వయంసేవకులే ప్రభుత్వాన్ని నడుపుతున్నప్పుడు, సహజంగానే ప్రభుత్వంతో మా సమన్వయం మెరుగ్గా ఉంటుంది. వారు (బిజెపి) ఘర్ కే లాగ్ (ఒకే కుటుంబం నుండి) కాబట్టి 2014 తర్వాత డైనమిక్స్ మారలేదు. సోదరభావం ప్రబలంగా ఉంది” అని హెూసబలే చెప్పారు.

జనాభా అసమతుల్యత సమస్యపై ఆందోళన వ్యక్తం చేస్తూ, ఆర్ఎస్ఎస్ “జనాభా అసమతుల్యత సమస్యను పరిష్కరించడానికి జనాభా విధానం అవసరంబీ విధానాన్ని త్వరగా రూపొందించడం ప్రభుత్వ బాధ్యత. కొన్ని వర్గాలలో చొరబాటు, మత మార్పిడి, అధిక జనాభా పెరుగుదల రేటు ప్రధానంగా ప్రజాస్వామ్య అసమతుల్యత ముప్పుకు కారణమవుతున్నాయి” అని పేర్కొన్నారు. పంజాబ్లో సిక్కుల మత మార్పిడి గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావిస్తు దీనిని తగినంతగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని సూచించారు. జబల్పూర్లో జరిగిన మూడు రోజుల ఆర్ఎస్ఎస్ కార్యకారిణి సమావేశాలలో పశ్చిమ బెంగాల్లోని పరిస్థితి ఎజెండాలో భాగం కాదని కొనసాగిస్తూ, గత సమావేశంలో బెంగాల్ గురించి ఒక తీర్మానం ఆమోదించమని గుర్తు చేశారు. “ముఖ్యంగా గత ఎన్నికల తర్వాత బెంగాల్లో పరిస్థితి దారుణంగా ఉంది. ముఖ్యంగా రాజకీయ నాయకత్వం, అక్కడి ముఖ్యమంత్రి కారణంగా అక్కడ ద్వేషం, ఘర్షణలు పెరిగాయి. సరిహద్దు రాష్ట్రాన్ని హింసాత్మకంగా, అస్థిరంగా ఉంచడం దేశానికి మంచిది కాదు. మా స్వయంసేవకులు బెంగాల్లో జాతీయ ఐక్యత, సామాజిక సామరస్యం కోసం క్రమం తప్పకుండా పనిచేస్తున్నారు” అని తెలిపారు. బీహార్ ఎన్నికల గురించి మూడు రోజుల సమావేశంలో ఎటువంటి చర్చలు జరగలేదని హెూసబాలే స్పష్టం చేస్తూ, “మేము ఎల్లప్పుడూ వంద ఓటింగ్ కోసం విజ్ఞప్తి చేస్తున్నాము. కులం, డబ్బు లేదా రాజకీయ పార్టీల ఉచిత వాగ్దానాల ఆధారంగా ఓటు వేయడం కంటే, జాతీయ, సామాజిక సమస్యల ఆధారంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కూడా మేము విజ్ఞప్తి చేస్తున్నాము” అని చెప్పారు.

ఓటరు జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) అంశంపై ఆయన మాట్లాడుతూ, “ఓటరు జాబితాలను శుద్ధి చేయడం మొదటిసారి జరగడం లేదుబీ ఇది క్రమం తప్పకుండా జరుగుతుంది. చాలా అవసరం. దీనికి ఎటువంటి వ్యతిరేకత ఉండకూడదుబీ ఎస్ఐఆర్ పద్ధతిపై అభ్యంతరాలు ఉన్నవారు ఈ విషయంలో ఈసీఐని సంప్రదించాలి” అని దత్తాత్రేయ సూచించారు.

ఆర్ఎస్ఎస్ సర్ సంఘచాలక్ డా. మోహన్ భగవత్ అధ్యక్షతన జరిగిన సమావేశాలలో మణిపూర్ పరిస్థితిపై చర్చించినట్లు ఆర్ఎస్ఎస్ సర్ కార్యవాహ తెలియజేస్తూ, “సరిహద్దు రాష్ట్రంలో పరిస్థితి మెరుగుపడుతోంది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ ప్రధానమంత్రి అక్కడే ఉండటంతో సహా కేంద్రం చర్యలు తీసుకుంది. స్వయంసేవకులు రెండేళ్ళుగా అక్కడ పనిచేస్తున్నారు. రాష్ట్ర ప్రజల మాదిరిగానే, మేము కూడా అక్కడ ప్రజాదరణ పొందిన ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాము. తగిన సమయంలో ప్రభుత్వం ఆ దిశలో పనిచేస్తుందని మేము హృదయపూర్వకంగా ఆశిస్తున్నాము” అని తెలిపారు. ఛత్తీస్గఢ్, జార?ండ్లలో మావోయిస్టుల లొంగుబాటును స్వాగతిస్తూ, ప్రభుత్వం ఆ ప్రాంతాల ఆందోళనలను చాలా సున్నితంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. మూడు రోజుల సమావేశంలో పాఠశాలలు, విశ్వవిద్యాలయాల నుండి హాస్టళ్ల వరకు, ముఖ్యంగా సరిహద్దు రాష్ట్రాలలో, ఐఐఎంలు, ఐఐటిలతో సహా యువతలో పెరుగుతున్న మాదకద్రవ్యాల దుర్వినియోగ ముప్పు గురించి కూడా చర్చించినట్లు ఆయన తెలియజేశారు.

దేశవ్యాప్తంగా ఉన్న 407 మంది ప్రతినిధులలో 397 మంది హాజరైన మూడు రోజుల సమావేశం, ఆర్ఎస్ఎస్ రెండవ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ మేధోమథనం. మూడు రోజుల సమావేశం ఎక్కువగా ఆర్ఎస్ఎస్ పంచ పరివర్తన్ను దేశంలోని ప్రతి మూలకు అనుసంధానించడానికి కొనసాగుతున్న, రాబోయే చొరవలతో సహా, సంస్థ శతాబ్ది సంవత్సరంలో సంఘ్ కార్యక్రమాలపై దృష్టి సారించింది.

దాదాపు 80,000 హిందూ సమ్మేళనాలు జరుగుతాయి (గ్రామీణ ప్రాంతాలలో 45,000, పట్టణ సమూహాలలో మిగిలిన 35,000). ఇంటింటికీ కుటుంబాలతో అనుసంధానం చేయడానికి గృహ సంపర్క్ అభియాన్, బ్లాక్ స్థాయిలో సామాజిక సద్భావ్ సమావేశంతో పాటు, జాతీయ స్థాయిలో జిల్లా స్థాయిలో ప్రముఖ పౌరులు, మేధావుల సమావేశాలు నిర్వహిస్తారు. సమావేశం చివరి రోజున, బిర్సా ముండా 150వ జన్మదినం, గురు తేజ్ బహదూర్ ‘బలిదానం’ 350వ సంవత్సరం,జాతీయ గీతం వందేమాతరం కూర్పుకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రకటనలను విడుదల చేసింది.

## విద్య, వైద్యం పట్ల మానవత్వంతో ముందుకు సాగుతున్న

# ప్రజా నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
మానవత్వం, ప్రజాసేవ, అభివృద్ధి పట్ల అంకితభావం కలిగిన ప్రజా నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విద్య, వైద్యం రంగాల్లో తన ప్రత్యేకత మరలా చాటుకున్నారు. పేదింటి యువకుడి ప్రాణం కాపాడిన మానవతా నాయకుడు మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం, చిన్నకొండూరు గ్రామానికి చెందిన 26 ఏళ్ల నిరుపేద యువకుడు నెల్లి గణేష్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న వెంటనే, రాజగోపాల్ రెడ్డి తన సొంత నిధులతో రూ.12,50,000 ఖర్చు చేసి కామినేని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స (Kidney Transplantation Operation) జరిగేలా చేశారు. ఈ సహాయం వల్ల యువకుడి ప్రాణం కాపాడబడింది. కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. మునుగోడు ప్రజలు తమ ప్రజానాయకుడి ఈ సేవా మూర్తి తత్వానికి హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యలో కొత్త అధ్యాయం - కస్తూరిబా పాఠశాల రూపురేఖల మార్పు

విద్య పట్ల అచంచలమైన అభిరుచి కలిగిన రాజగోపాల్ రెడ్డి, విద్య, వైద్యం నా రెండు కళ్ళు అని పేర్కొంటూ ప్రభుత్వ బడులలో నాణ్యమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ముందడుగు వేశారు. మర్రిగూడ మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో, తన మాతృమూర్తి పేరుతో ఉన్న కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.50 కోట్ల వ్యయంతో అద్భుతమైన మౌలిక వసతులను ఏర్పాటు చేశారు.

9 కొత్త తరగతి గదులు
36 బాత్రూములు, ఆధునిక టాయిలెట్లు



భద్రతా గోడ, ఆటస్థలం, సెప్టిక్ ట్యాంక్
326 విద్యార్థినులకు కొత్త బెడ్స్, యూపీవీసీ విండోలు
డ్రైనేజీ లైన్, ఫ్లడ్లైట్స్, సెక్యూరిటీ రూమ్ మొదలైన అనేక సదుపాయాలు

ఈ మౌలిక సదుపాయాల అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారు, ఆదివారం చౌటుప్పల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రజల ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ చూపుతూ కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండలం, లక్కారం సాన్ జాన్ స్కూల్ వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించిన్నారు 50 సంవత్సరాల పైబడినవారికి ఉచిత కంటి పరీక్షలు, ఆపరేషన్ అవసరమైతే హైదరాబాద్కి తరలించి ఉచితంగా శస్త్రచికిత్సలు చేయించే ఏర్పాట్లు చేశారు. ప్రజల మనసులు గెలుచుకుంటున్న ప్రజా నాయకత్వం సేవకు




కట్టుబడి, ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రతి కార్యక్రమంలో మానవత్వం ప్రతిబింబింపజేస్తున్న రాజగోపాల్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ఆదర్శ ప్రజాప్రతినిధిగా నిలుస్తున్నారు. ప్రజలే తన శక్తి, ప్రజలే తన ప్రేరణ అనే భావనతో మునుగోడు అభివృద్ధికి పునాది వేస్తున్న ఈ నాయకుడు నిబద్ధతతో కూడిన న్యాయకత్వానికి ప్రతీక”గా మాలాంటి వారికి ఎంతో ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ సందర్భంగా వారికి నా ధన్యవాదాలు




**రేఖ గౌడ్ బోయలపల్లి**
**తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు**

# హైదరాబాద్ లో 60వ ఐజీఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్ తొలిసారి ఆతిథ్యమిస్తున్న భారత్

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
గోల్ఫ్ కు చిరునామాగా మారుతున్న హైదరాబాద్ మరో అతిపెద్ద టోర్నీకి వేదికైంది. తొలిసారి భారత్ ఆతిథ్యమిస్తున్న ప్రతిష్టాత్మక 60వ ఐజీఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్ ను తెలంగాణ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రారంభించారు. వారం రోజుల పాటు జరిగే ఈ ఛాంపియన్ షిప్ లో 24 దేశాలకు చెందిన 180 మంది రోటరీ గోల్ఫ్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. పలు సేవాకార్యక్రమాలను నిర్వహించే రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ గోల్ఫింగ్ ఫెలోషిప్ ఆఫ్ రోటారియన్స్ (ఐజిఎఫ్ఆర్) సహకారంతో ప్రసూతి ,శిశు ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ప్రతీ ఏడాదీ దీనిని నిర్వహిస్తోంది. హైదరాబాద్ గోల్ఫ్ క్లబ్, బౌల్డర్ హిల్స్ గోల్ఫ్ %డ% కంట్రీ క్లబ్ , వూటీ గోల్ఫ్ కౌంటీలలో ఈ ఛాంపియన్ షిప్ జరుగుతుంది. ఈ టోర్నీ ద్వారా కేవలం గోల్ఫ్ క్రీడ ప్రమోషన్ కోసమే కాకుండా మన దేశంలోని పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలు, ఆతిథ్యం వంటి వాటిని విదేశీ గోల్ఫర్లకు అందించడమే లక్ష్యంగా ఉండబోతోంది. హైదరాబాద్ లో అద్భుతమైన ఫలఖ్ నామా ప్యాలెస్ , గోల్కొండ ఫోర్ట్ వంటి టూరిజం స్పాట్స్ నూ ఈ



ఛాంపియన్ షిప్ లో భాగం చేశారు. టోర్నీలో ఆడుతున్న గోల్ఫర్లకు ఈ పర్యాటక ప్రాంతాల ప్రత్యేకతలను వివరిస్తూ సందర్శన ఏర్పాటు చేయనున్నారు. 60వ ఐజీఎఫ్ఆర్ వరల్డ్ గోల్ఫ్ ఛాంపియన్ షిప్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రి జూపల్లి కృష్ణారావు దీనిలో పాల్గొంటున్న గోల్ఫర్లకు అభినందనలు తెలిపారు. మంత్రి జూపల్లి మాట్లాడుతూ ఇంత పెద్ద అంతర్జాతీయ గోల్ఫ్ ఈవెంట్ కు ఆతిథ్యమిచ్చే అవకాశం తెలంగాణకు రావడం గర్వంగా భావిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం తరపున టూరిజం శాఖ మంత్రిగా ఎటువంటి మద్ధతు కావాలన్నా అందిస్తామని తెలిపారు. ప్రపంచంలోనే అత్యుత్తమ గోల్ఫ్ కోర్సులు



హైదరాబాద్ లో ఉండడం , వాటిలోనే ఈ అతిపెద్ద టోర్నీ జరుగుతుండడం సంతోషంగా ఉందని మంత్రి జూపల్లి చెప్పారు. టూరిజం అభివృద్ధి క్రీడలతోనూ ముడిపడి ఉందని, ముఖ్యంగా విదేశీ పర్యాటకలకు అద్భుతమైన ఆతిథ్యం ఇవ్వడం తమ బాధ్యతగా చెప్పుకొచ్చారు. ఈ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి వచ్చిన క్రీడాకారులు హైదరాబాద్ ఆతిథ్యం స్వీకరించడమే కాకుండా ప్రముఖ పర్యాటక ప్రాంతాలను ప్రత్యేకంగా వీక్షించాలని కోరారు. ప్రభుత్వం తరపున వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తామని, ప్రపంచ టూరిజంలో హైదరాబాద్ కు ఈ టోర్నీ ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తుందని ఆకాంక్షించారు.

# సంపాదకీయం.. కులమతాల ఉచ్చుల్లో విఫల రాష్ట్రం

బిహార్ గురించి మాట్లాడడమూ లేదా రాయడమూ బాధాకరమైన విషయమే. స్వతంత్ర భారతదేశంలో బిహార్ కథ సంపూర్ణ నిర్లక్ష్యం, వ్యర్థ ప్రగల్భాల చరిత్రే. 1947లో భారతదేశ సమస్త రాష్ట్రాలు ఒకే ప్రారంభ స్థానంలో ఉన్నాయి. స్వాతంత్ర్య వేళ, లేదా భారత గణతంత్ర రాజ్యం ప్రభవించిన పొద్దులో తమను వెనుకనే వదిలివేసి స్వతంత్ర దేశం ముందుకు సాగిపోయిందని ఏ రాష్ట్రమూ చెప్పదు, చెప్పలేదు. నాడు కేంద్రంలోనూ, దాదాపుగా అన్ని రాష్ట్రాలలోనూ అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టీయే కనుక దేశవ్యాప్తంగా ఎల్లెడలా ఒకే విధానాలు, కార్యక్రమాలు అమలయ్యాయి. నిజానికి కొన్ని ప్రగతిశీల భావాలను తొలుత బిహార్‌లోనే ప్రయోగాత్మకంగా అమలుపరిచారు. అవి అక్కడ నుంచి ఇతర రాష్ట్రాలకు విస్తరించాయి. భూ సంస్కరణలు, భూముల పంపిణీ అందుకు ఉదాహరణలు. ప్రజాహితాన్ని ఔదలదాల్చిన నాయకులు బిహార్‌లో ఉండేవారు. సుపరిపాలనను సమర్థంగా అందించిన పాలనా వ్యవస్థ, దీక్షాదక్షతలతో తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించిన సివిల్ సర్వెంట్లు ఉండేవారు. దేశంలోనే మహా సస్యశ్యామల క్షేత్రాలు బిహార్‌లో ఉండేవి. ఆరు రుతువుల్లోనూ నిండుగా ప్రవహించే జీవనది గంగమ్మ చెంతనే ఉన్నది. సహజ వనరులు అపారం. భారత్‌లో తొలి ఉక్కు కర్మాగారాలు అవిభక్త బిహార్‌లోనే ప్రారంభమయ్యాయి. దేశంలోని నాలుగు ప్రముఖ హైకోర్టుల్లో ఒకటి పట్నాలో ఉండేది. దృఢమైన న్యాయవ్యవస్థ వర్ధిల్లేది. మరి బిహార్ ఎందుకు విఫలమయింది? బిహార్‌పై అధికారిక సమాచారం మహా నిరుత్సాహం కలిగిస్తుంది. వాస్తవ పరిస్థితులు అంతకంటే అధ్వానమైనవని పరిశీలకులు ఘంటాపథంగా చెప్పుతారు. ఈ శోచనీయ పరిస్థితులకు ప్రతి ప్రభుత్వమూ నిందార్హమైనదే. నితీశ్‌కుమార్ నవంబర్




24, 2005 నుంచి ముఖ్యమంత్రిగా ఉన్నారు. (మధ్యలో 278 రోజులు మినహా. ఆ స్వల్పకాలిక ముఖ్యమంత్రిని నితీశ్ స్వయంగా ఎంపిక చేశాడు). అంటే నితీశ్ 20 సంవత్సరాల పాటు బిహార్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ఆయన తరువాత సుదీర్ఘకాలం పాలించిన నేత లాలూప్రసాద్ యాదవ్ (లేదా ఆయన సతీమణి) 1990 నుంచి 2005 దాకా బిహార్‌లో లాలూ పాలన నడిచింది. 35 సంవత్సరాల వయసులోపు బిహారీలకు ఒకే ఒక్క ముఖ్యమంత్రి – నితీశ్ కుమార్ – మాత్రమే తెలుసు. బిహార్ అసెంబ్లీకి ఇప్పుడు జరగనున్న ఎన్నికలు 1990ల నాటి లేదా అంతకు ముందటి సంవత్సరాలలోని ప్రభుత్వాల గురించి కాదు. నితీశ్ నాయకత్వం, ఆయన ఇరవై సంవత్సరాల పాలనపై 2025 ఎన్నికలలో బిహారీలు తీర్పు ఇవ్వనున్నారు. 2025లో బిహార్ జనాభా 13.43 కోట్లు అని అంచనా. 1 కోటి నుంచి 3 కోట్ల మంది బిహారీలు తమ రాష్ట్రం వెలుపలి ప్రాంతాలకు వలసపోయారని అంచనా. బిహార్‌లో నిరుద్యోగిత, పేదరికానికి ప్రధాన కారణాలు: యువజనుల నిరుద్యోగిత రేటు 10.8 శాతం. విద్యాస్థాయి ఎంత ఎక్కువగా ఉంటుందో నిరుద్యోగిత రేటు కూడా అంత అధికంగా ఉండడం ఒక వైరుధ్యం. కేవలం 1,35,464 మంది బిహారీలు మాత్రమే తమ రాష్ట్రంలోని పరిశ్రమలలో ఉద్యోగులుగా ఉన్నారు. వీరిలో కేవలం 34,700 మంది మాత్రమే శాశ్వత ఉద్యోగులు. భారతదేశంలో అత్యధిక పేదరికం రేటు బిహార్‌లో ఉందని 2024లో నీతిఆయోగ్ నివేదిక ఒకటి వెల్లడించింది. 64శాతం కుటుంబాల నెలసరి ఆదాయం పదివేల రూపాయల కంటే తక్కువగా ఉన్నది. నెలసరి ఆదాయం రూ.50 వేల కంటే ఎక్కువ ఉన్న కుటుంబాలు 4శాతం మాత్రమే. మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎమ్‌పీఐ– ఆరోగ్యం, విద్య, జీవన ప్రమాణాలలో బహుళ లేమిని ఒకేసారి పరిశీలించడం ద్వారా పేదరికాన్ని అంచనా వేస్తుంది) అత్యంత చెత్త పనితీరు కనపరిచే రాష్ట్రం బిహార్. బిహార్ ప్రస్తుత ఆర్థిక స్థితిగతులకు నితీశ్‌కుమార్ ప్రభుత్వానిదే బాధ్యత. భారత్ జనాభాలో 9శాతం బిహార్‌లో ఉండగా, స్థూల దేశీయోత్పత్తిలో ఆ రాష్ట్రం వాటా 3.07 శాతమే. 2023–24లో బిహారీల తలసరి ఆదాయం రూ.32,174 (జాతీయ సగటు తలసరి ఆదాయం రూ.1,06,744లో మూడో వంతు) మరింత ఆందోళనకరమైన విషయమేమిటంటే బిహార్ తలసరి ఆదాయం జాతీయ సగటు ఆదాయం పెరుగుదల రేటు కంటే తక్కువ రేటులో పెరుగుతోంది. రెండిటి మధ్య అంతరం అంతకంతకూ పెరుగుతోంది. ఆర్థికాభివృద్ధికి అపార అవకాశాలు ఉన్నప్పటికీ బిహార్ పేద సమాజంగా, విఫల రాష్ట్రంగా ఎందుకు మిగిలిపోయింది? ఆ రాష్ట్ర రాజకీయాలే అందుకు కారణం, సందేహం లేదు. బిహార్ ప్రభుత్వమూ, దాని వ్యవస్థలూ తమకుతాము వేసుకున్న కులం, మతం ఉచ్చుల్లో చిక్కుకుపోయాయి. బిహార్ ప్రజలలో తీవ్ర విభేదాలకు మతం ఒక పెద్ద కారణం. రాష్ట్ర ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామ్యంతో పరిపాలనలో ప్రతి అంశాన్ని మతం ప్రభావితం చేస్తోంది. ముస్లింలు నమ్మకద్రోహులు, కృతఘ్నులు అని, తత్కారణంగా వారి ఓట్లను తాను ఆశించడం లేదని గిరిరాజ్‌సింగ్ అనే బీజేపీ నేత వ్యాఖ్యానించాడు. ముస్లింలు 17శాతంగా ఉన్న రాష్ట్రంలో ఆయన ఈ వ్యాఖ్య చేశాడు మరి. బిహార్ ప్రజల పిచ్చాపాటీలో కులమే ప్రధాన అంశం. రాజకీయాల గురించిన చర్చ కూడా కులం చుట్టూనే నడవడం పరిపాటి. హిందువులు ఓబీసీలుగా, ఎమ్‌బీసీలుగా, ఈబీసీలుగా చీలిపోయి ఉన్నారు. ఈబీసీలలోని 12 కులాలలో నాలుగు మాత్రమే ప్రధానమైనవిగా పరిగణన పొందుతున్నాయి. కుల మతాలకు మితిమీరిన ప్రాధాన్యమివ్వడం వల్ల బిహార్ ప్రజలలో పరస్పర అనుమానాలు, విరోధ భావాలు, ఘర్షణలు పెరిగిపోతున్నాయి. బిహార్ రాజకీయాలలో మార్పు వచ్చి తీరాలి. ఆ మార్పును ఎవరు సాధిస్తారు? ఈ ప్రశ్నకు భిన్న సమాధానాలు వస్తాయి. మార్పును తీసుకువచ్చే నాయకుడు నితీశ్‌కుమార్ మాత్రం కానే కాదని ఇంగిత జ్ఞానం ఉన్న ప్రతి ఒక్కడూ చెప్పగలడు. ఆయన తన ఇరవై సంవత్సరాల పాలనా అలవాట్లలో పాదుకుని పోయివున్నాడు. అనూహ్య రీతుల్లో ప్రవర్తించడం ఆయనకు పరిపాటి. ఇప్పుడు ఆరోగ్య సమస్యలు కూడా ఆయనను చుట్టుముట్టాయి. నితీశ్ తననుతాను మార్చుకుని బిహార్ పాలనలో, సమాజంలో మౌలిక మార్పులు తీసుకురాగలరని భావించడం, ఆశించడం మూర?త్వమే అవుతుంది. బీజేపీతో జత కట్టిన ప్రతి ప్రాంతీయ పార్టీ పతనమయింది. ఉనికినీ కోల్పో యింది. నితీశ్ నాయకత్వంలోని జనతాదళ్(యు) భవిష్యత్తు అందుకు భిన్నంగా ఉండదు. కులం కుటుంబానికే పరిమితమవ్వాలి. మతాన్ని పూజా ప్రదేశాలలోనే అనుష్ఠానించాలి. రాజకీయ వ్యవహారాలనూ పాలనా వ్యవస్థలనూ ఎట్టి పరిస్థితులలోనూ ప్రభావితం చేయకుండా కులమతాలను కట్టడి చేయాలి. బిహార్ ప్రజలు ఈ సత్యాన్ని గ్రహించి జాగృతమయినప్పుడే తమకుతాము వేసుకున్న ఆ ఉచ్చుల నుంచి బయటపడగలుగుతారు.

# "చిన్న రాష్ట్రం సాకారమైందీ కానీ బీసీ, ఎంబిసి, ల సమన్యాయం ఎక్కడ?"



మన్నారం నాగరాజు
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

భారతదేశంలో చిన్న రాష్ట్రాల కోసం జరిగిన పోరాటాలు ఎప్పటికప్పుడు ఒక ప్రధాన రాజకీయ అదెందాగా నిలిచాయి. భౌగోళిక విస్తీర్ణం తగ్గి పరిపాలన సులభతరం అవుతుందని, ప్రాంతీయ సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయని, ప్రజలకు సమాన న్యాయం లభిస్తుందని ఆశతో ప్రజలు చిన్న రాష్ట్రాల కోసం కష్టపడ్డారు తెలంగాణ, ఝార?ండ్, చత్తీస్ గఢ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాల ఆవిర్భావం ఈ స్వప్నాన్ని నిజం చేసింది. అయితే ప్రశ్న ఏమిటంటే ఈ చిన్న రాష్ట్రాల్లో నిజంగా అన్ని వర్గాలకూ, ముఖ్యంగా బీసీలకు, రాజకీయ సమన్యాయం 'కలుగుతోందా? చిన్న రాష్ట్రాల కోసం పోరాటంలో ప్రధాన నివారం "సమాన నవరుల పంపిణీ, సమాన రాజకీయ అవకాశాలు" అని తెలంగాణ ఉద్యమంలో కూడా సీలు (Backward Classes ముఖ్య భూమిక పోషించారు. పల్లె స్థాయి నుండి నగర స్థాయినకు వేలాది బీసీ నాయకులు, కార్యకర్తలు ఉద్యమంలో తలములయ్యారు. ఆత్మగౌరవం స్థానిక పాలన, సొంత వనరులపై హక్కులనే నినాదాలు బీసీ సమాజంలో విశేష స్పందన కలిగించాయి. కానీ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆ సమానవక్కడో కరువయ్యాయి. ముఖ్యమంత్రి మంత్రివర్గం, ముఖ్యమైన అధికార పదవుల్లో బీసీల శాతం అతి తక్కువగా ఉండటం గమనార్హం. చిన్న రాష్ట్రం ఏర్పడితే అధికారం సులభంగా అందుతుందని భావించిన బీసీల ఆశలు, వాస్తవ రాజకీయ కుతంత్రాల కింద నలిగిపోయాయి.

రాజకీయ సమన్యాయం అనేది కేవలం పదవులు పంచుకోవడమే దబీ నిర్ణయాధికారం, విధానాల రూపకల్పనలో సమాన పాత్ర కలిగి ఉండటమే. బీసీలు బకాభాలో 50% పైగా ఉన్నా అసెంబ్లీ సీట్లలో, మంత్రివర్గంలో, లోకసభ స్థానాల్లో వారి ప్రాతినిధ్యం చాలా తరువగా ఉండటం అనమాడతను చూపిస్తుంది. ఒక చిన్న రాష్ట్రంలో భౌగోళిక సౌలభ్యం ఉన్నా, రాజకీయ నిర్ణయాలు కా సాంప్రదాయిక కులాధారిత శక్తుల చేతుల్లోనే ఉండటం సమన్యాయం కేవలం నినాదంగా మిగిలిపోవడానికి కారణదవుతోంది. తెలంగాణ ఏర్పాటుకు ముందు బీసీ వర్గాలు ఉద్యమానికి వెన్నెముకలా నిలిచాయి. కానీ అవిర్భావం తరువాత మంత్రివర్గంలో, ముఖ్య పదవుల్లో వారికున్న ప్రాధాన్యం చాలా చాలా తక్కువ, ముఖ్యమంత్రి పరచి లేదా ముఖ్య మంత్రిత్వ శాఖలు (హెశాం, ఆర్థిక శాఖ, మున్సిపల్, రెవెన్యూ) బీసీలకు దూరంగానే ఉన్నాయి. గ్రామ, మండల స్థాయిలలో కొంతమేర బీసీ నాయకులు ఉన్నా విధాన రూపకల్పనలో ప్రభావం చూపే స్థాయిలో అవకాశం తక్కువ. ఇక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ఏర్పాటు వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యాన్ని, చాలా స్పష్టంగా చెప్పారు "అధికార వికేంద్రీకరణ ద్వారా బహుజనులకు, ముఖ్యంగా సామాజికంగా వెనుకబడిన వర్గాలకు, నిజమైన రాజ్యాధికారం దేవాలి" అని ఈ ఆలో ఆలోచన ప్రకారం, చిన్న రాష్ట్రాల ద్వారా అధికారం కొద్దిమంది చేతుల్లో కాకుండా, గ్రామాల నుంచి పట్టణాల వరకు సమానంగా పంచబడాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జరిగిన ఉద్యమంలో ఈ భావజాలం కొంతవరకు ప్రతిఫలించింది. ఎందుకంటే, ఆ ఉద్యమంలో బడుగు బలహీడ వర్గాలే కాకుండా, బీసీ లు, ఎంటీసీ లు, నిమ్న కులాలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వీని రక్తం, చెమట, త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది. కానీ రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాలు గడిచినా, అంబేద్కర్ కలలలోని "నిజమైన ప్రజాధికారం" ఈ వర్గాలకు ఎంతవరకు చేరిందో ఆలోచిస్తే నిరాశ కలుగుతుంది.

## స్థానిక సంస్థల నుంచే ప్రజాస్వామ్యానికి ప్రవేశం

నిమ్న కులాలకు చెందిన వ్యక్తులు రాజకీయ ప్రస్థానంలో ముందుకు రావాలంటే మొదటగా స్థానిక సంస్థలలో సర్పంచ్, కార్పొరేటర్, వార్డు కౌన్సిలర్ వంటి పదవులలో అవకాశాలు రావాలి. ఎందుకంటే, ఇవే రాష్ట్ర అసెంబ్లీలు, పార్లమెంటులకు పునాది రాళ్లు కానీ వాస్తవం ఏమిటంటే, రాష్ట్రంలోని వేట గ్రామాల్లో ఇప్పటికీ కొంతమంది కులాలవారికి ఒక్కసారి కూడా సర్పలర్ పదవి దక్కలేదు. రిజర్వేషన్లు మొత్తం 8592 సర్పంచ్ స్థానాల్లో బిసిలకు రిజర్వ్ అయిన 20956 స్థానాల్లో మున్నూరు కాపులకు 549, గౌడ్లకు 816, యాదవులకు 560, ముదిరాళ్లకు 626 స్థానాలు దక్కాయి. మొత్తం 6490 ఎంపిటిసి స్థానాల్లో వీసీలకు రిజర్వ్ అయిన 2206 స్థానాల్లో మున్నూరు కాపులకు 457, గౌడ్లకు 738, యాదవులకు 467, ముదిద్దాలకు 418 స్థానాలు దక్కాయి, మొత్తం 434 ఎంపిపి స్థానాల్లో బీసీలకు రిజర్వ్ అయిన 147 స్థానాల్లో మున్నూరు రాపులకు 42, గౌడ్లకు 40, యాదవులకు 31 ముదిరాళ్లకు 22 స్థానాలు లభించాయి. మొత్తం 441 ఎంపీటీసీ, స్థానాల్లో బిసిలకు రిజర్వ్ అయిన 149 స్థానాల్లో మున్నూరు కావులకు 15, గౌడ్లకు 31, యాదవులకు 24, ముదిరాజకు 10 స్థానాలు లభించాయి. జిల్లా పరిషత్ ను, మున్సిపల్ కౌన్సిలర్లు, మున్నిపల్ చైర్యపు, కార్పొరేటర్లు ఈ పదవులకు ఎన్నికల్లో కూడా బిసీలకు అవే విధమైన ప్రాతినిధ్యం దక్కింది. ఒక కులానికి గ్రామంలో ఓటు శాతం ఉన్నా,ఆ స్థానాన్ని ఎప్పటికీ ఇతర శక్తివంతమైన కులాలే ఆక్రమిస్తారు. కారణం ఏబిసి డి. రిజర్వేషన్ విధానంలో వర్గీకరణ లేకపోవడం. 2014లో తెలంగాణలో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీలకు 34% రిజర్వేషన్ కల్పించబడింది. ఇది కాగితం మీద మంచి శాతం అనిపించినా, వర్గీకరణ లేకపోవడం వల్ల రిజర్వేషన్ ఎక్కువగా ప్రభావవంతమైన బీసీ కులాలకే దక్కింది. మిగిలిన నిమ్న, బలహీన బీసీ కులాలకు మాత్రం ప్రాతినిధ్యం దొరకలేదు ఇక 2019లో స్థానిక సంస్థలరాష్ట్రంలో మొత్తంగా 12,751 గ్రామ పంచాయతీలున్నాయి. పంచాయతీల్లో 50 శాతానికి లోబడే రిజర్వేషన్లు ఉండాలన్న సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో బీసీలకు 22,8 శాతం, వారిలో 3146 ఎస్టీలు, 2113 ఎస్సీలు, 3346 లు, ఓపెన్ క్యాటగిరీలో 1417 మంది సర్పంచ్లు బాధ్యతల్లోకి వచ్చినట్టు పంచాయతీరాజ్ గతంలో ఉన్నతాధికారులు వెల్లడించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలు పాలించిన పంచాయతీరాజ్ సంస్థలో బీసీ రిజర్వేషన్లు 34 నుంచి 21శాతం తగ్గించి బీసీలనా యకత్వాన్ని ఎదుగకుండా దెబ్బ తీశారు. నిజానికి బిఆర్ఎస్ సర్కార్ సుప్రీంకోర్టులో బీసీల కేసు వాదించ కుండా వాపస్ తీస్నాని బీసీలకు అన్యాయం చేసింది. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా రూప్ బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 21 శాతానికి తగ్గించింది. అదీగాక ఇంకేవేవో తప్పుడు చెక్కులు చూపి కేవలం 18 శాతం రిజర్వేషన్లు అనులు చేశారు. మొత్తం గ్రామపంచాయతీలు సుమారు 12,751 రాగా 56శాతం జనాభా ఉన్న బీసీలకు 8822 గ్రామ పంచాయతీలు దక్కాలి గీతంలో లెక్క 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే 4300 పంచాయతీలో బీసీలకు దక్కాలి . కానీ 2332 మాత్రమే కేటాయించింద్రు అంటే సుమారు 22 శాతం మాత్రమే దక్కాయి. దీంతో రెండు వేల గ్రామ సర్పంచులు 3వేల వార్డు మెంబర్లు బీసీలకు దక్కాల్సినవి దర్కకుండా పోయాయి. అట్లనే ఇడ్పీటీసీ, ఎంపీటీసీ, జిల్లా పరిషత్ చైర్మన్, మండల్ పరిషత్ చైర్మన్ పదవులల్ల కూడా బీసీ రిజర్వేషన్లను 34 శాతం నుంచి 22 తగ్గించి బీసీల నాయకత్వాన్ని ఉద్దేశపూర్వకంగా అణచివేశారు.

## ఇక మహిళలు

50% పంచాయతీలు 6,378 కేటాయించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయ సామాజిక నేపథ్యం 1962 నుంచి 2018వరకు ఎమ్మెల్యేలుగా అగ్రకులం, 800 మంది గెలిస్తే, చీసీల ఎమ్మెల్యేలు 200, మైనార్టీలు, 104 ఎమ్మెల్యేలు, లోక్సభ సభ్యులు 24 లోక్సభసభ్యులు అగ్రముబాబు, 300, కాగా బీసీలు 42, ఎమ్మెల్సీలు 200, 43, 41. రాబి మంత్రివర్గంలో, అగ్రకులాలు, 564, బిసి మంత్రులు, 142, మైనార్టీలు 45, అగ్రకులాలు 5 సంవత్సరాలుగా స్పీకర్లు 40, బీసీలు సుమారు ఐదుగురు, ఇక ముఖ్యమంత్రులు సంవత్సరాలుగా 53 మంది అగ్రవర్ణాలే వివిధ పత్రికల ఆధారంగా సమోదైన సంఖ్య, బీసీ ముఖ్యమంత్రి ఇంతవరకు లేరు అనేవి నగ్న సత్యం. ఒక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014 లో రెడ్డి సామాజిక వర్గం ఎమ్మెల్యేలు 42, 2018లో 40, నెలకు సామాజిక వద్ద ఎమ్మెల్యేలు 2014లో 03, 2018 లో 10, కమ్మ సామాజిక వర్గానికి చెందినవారు. 2014లో 0, 2018లో 05, బ్రాహ్మణ వర్గానికి చెందినవారు. 2014లో, 02, 2018లో02, ఆర్యవైశ్య ఎమ్మెల్యేలుగా 2014లో 01, 2018లో. 01. మైనార్టీ వర్గానికి చెందినవారు 2014 లో 08, ఎమ్మెల్యేలు 2018 లో 08. ఒక బీసి ఎమ్మెల్యేలు 2014 లో 20, 2018 లో 22, ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఇక తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత 2014 -16 సలఃస్థానిక సంస్థల్లో సర్పంచులు గా గెలుపొందిన కులాలు, రెడ్డి సామాజిక వర్గం, 1081, కాగా, వెలుమా సామాజిక వర్గం 119, కమ్మ సామాజికి వర్గం: 97, బ్రాహ్మణ సామాజిక వర్గం 28, వైశ్య సామాజిక వర్గం: 37, ముస్లిం సామాజిక వర్గం: 44, తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత 2014లో జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో ఫలితాలను గమనిస్తే 04 శాతం రిజర్వేషన్లు, బీసీ రిజర్వేషన్ అయిన స్థానాలలో సుమారు 2950 స్థానాలలో మున్నూరు కాపులకు 5411, గౌడలకు, 818, యాదవులకు 500, ముదిరాజులకు 625, స్థానాలు దక్కాయి, ఎంపీటీసీ స్థానాలలో బీసీల రిజర్వేషన్ ప్రకారంగా సుమారు, యాదవులకు 167, కాపులకు 407, గౌడలకు 733, ముదిరాజులకు 416, స్థానాలు దశ్యాలు,ఎంపీపీ స్థానాల్లో మున్నూరు కాపులకు 42, గౌడలకు 40, యాదవులకు 31, ముదిరాజులకు 22, స్థానాలు లభించాయి, ఇచ్పీటికీ స్థానాల్లో, మున్నూరు కాపులకు 46 గౌడలకు 31, యాదవులకు 24, ముదిరాజులకు 16, స్థానాలు దక్కాయి. ఒక అనుచబడ్డ కులాలకు ప్రాతినిధ్యం లేకుండా 76 సంవత్సరాలుగా పాలించిన పాలకులు కళ్ళడు ఈ కులాలు కనబడలేదా...? ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని, చట్టాలను అనుసరించి పారదర్శకంగా, పనిచేయాలి శాసనము ద్వారా నిర్మితమైన భారత రాజ్యాంగం అందరికీ సమాన వాట కల్పించాలని, ప్రభుత్వ శాసన నిర్మాణ శాఖ, ద్యాయశాఖ, కార్యనిర్వహణ శాఖ అనే ఈ మూడు అంగాల ద్వారా పనిచేస్తుంది. శాసన నిర్మాణ శాఖ కేంద్రంలో లోక్సభ, రాష్ట్రంలో అసెంబ్లీ శాసనమండలి, ద్వారా పనిచేస్తుంది వీటిపై గత 60 సంవత్సరాలగా ఎవరి ఆధిపత్యం ఉందో మరందరికీ తెలిసించే ఒక ప్రక్కన కార్యనిర్వాహక శాఖ మంత్రి సచివాలయంలో పదినాలయాలు, కమిషనరేట్లు డైరెక్టర్లు, ఇతర అనేక పాలన లో ఎవరు ఉంటున్నారు అనేది మనకు అర్థమయ్యింది. ఇక రాజకీయ పార్టీల అధ్యక్షులు, అగ్రవర్ణాలు దక్కిన శాతం కాంగ్రెస్ పార్టీ,( 60%), బిజేపీ( 90%) శాతం టిడిపి (100%) సిపిఐ (100%) సిపిఎం (100%) బిఆర్ఎస్ (100%) వైఎస్ఆర్సిపి (100%) ఇక మహిళల పట్ల, సాధికారత తో పాటు శ్రద్ధచూపిస్తున్నట్లు నటించడంలో నేటి సాటి ఈ పార్టీలు, మహిళల పట్ల చిత్తశుద్ధి లేక సమతుల్యత లేక స్వాతంత్రం వచ్చి నాటి నుండి మహిళలకు ఎమ్మెల్యే సీటు ఎంపీ ఎమ్మెల్సీలల్లో టికెట్లు ఇయ్యడానికి ఈ పార్టీలకు చేతులు రావు, కానీవారి ఓటు మాత్రం కావాలి.ఇదెక్కడి సమన్యాయం , ఇక 1964 తర్వాత దాదాపు 5000 పైగా బస్ ఐపీఎస్, ఐఎఫ్ఎస్ మొదలగు ఉన్నత సర్వీసులలో అధికారులలో సుమారు 8000 వరకు అగ్రకులాల వారే నియమించబడ్డారు. బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ అప్పటికే జనరల్ సీట్లో అగ్రకులాలకు రిజర్వు చేయుచున్నట్టుగా నియమించడం జరిగింది.. బిసి రిజర్వేషన్ లేనప్పుడు అన్ని నియమకాలు కూడా అగ్రకులస్తులే నియామకాలు పెద్ద ఎత్తున జరిగింది.

10.78%,19. 90%, ఇక కేంద్ర సర్వీస్ లో గ్రూప్ ఏ లో 11: 29%, దిలో 12, 68% నిబ్బందిలో మాత్రం, 66% ఎస్సీలు, ఎస్టీలు 15% పై మిగిలిన శాతాన్ని మొత్తం బీసీలుగా ఉన్నారు. ఒక ఉదాహరణకు, ఒక మండలంలో 10 సర్పంచ్ స్థానాలు ఉన్నాయనుకుందాం. అందులో 3-4 బీసీ రిజర్వేషన్ ఉన్నా, ఆ స్థానాలన్నీ పెద్ద రాజకీయ ప్రభావం ఉన్న బీసీ ఉపవర్గాలకే వెళ్ళే అవకాశం ఉంది. ఎంపీలు లేదా సామాజికంగా చాలా వెనుకబడిన ఉపవర్గాలు మాత్రం మళ్ళీ పక్కకు నెట్టబడతాయి, స్వాతంత్ర్యం వచ్చిన వారి నుంచి ఇప్పటి వరకు, అంటే 75 సంవత్సరాలుగా, పాలకులు బీసీల విషయంలో ఒకే రకమైన తప్పు చేస్తూ వచ్చారు "వర్గీకరణ లేకుండా రిజర్వేషన్" ఈ విధానం వల్ల రిర్వేషన్ ప్రయోజనం శక్తివంతమైన బీసీ కురాల వద్దే కేంద్రీకృతమైపోయింది. దాంతో బీసీలలోని నిన్ను కులాలు, ఎంబీసీ లు రాజకీయంగా, ఆర్థికంగా లంకా అట్టడుగునే ఉన్నారు ప్రతి ప్రభుత్వం తమ పాలనలో "బీసీలకు ప్రాధాన్యం" ఇస్తామని హామీ ఇచ్చినా, వాస్తవానికి స్థానిక సంస్థల్లోనూ, చట్టసభల్లోనూ ఈ వర్గాలు ప్రాతినిధ్యం పెంచే విధమైన ప్రణాళికలు అమలు కాలేదు. బీసీలు కే కులం కావని, వందలాది కులాల సమాహారముని మనందరికీ తెలుసు, వీటిలో ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితులు విపరీతంగా తేడా ఉంటాయి. కొన్ని కులాలు చరిత్రలోని శక్తివంతంగా ఎరిగాయి. మరికొన్ని కులాలు ఇప్పటికీ విద్య, ఉద్యోగాలు, రాజకీయ ప్రాతినిధ్యం వంటి అంశాలలో చాలా వెనుకబడి ఉన్నాయి. వర్గీకరణ లేకుండా రిజర్వేషన్ ఇవ్వడం అంటే, ఇప్పటికే బలమైనవారికి మరింత బలం ఇవ్వడమే అవుతుంది. అంబేడ్కర్ ఆలోచన ప్రకారం, నిజమైన సామాజిక న్యాయం అంచాలంటే రిజర్వేషన్ లోపలే ఉపవర్గీకరణ తప్పనిసరి. ఈ సమస్యకు పరిష్కారం సాధించాలంటే, మొదటగా ప్రజల్లో అవగాహన రావాలి. ఒక నిమ్న కులానికి చెందిన వ్యక్తి సర్పండ్, కార్పొరేటర్, వార్డు కౌన్సిలర్ ఎన్నిక కాకపోతే, ఆయన లేదా ఆమె అసెంబ్లీ, పార్లమెంట్ స్థాయికి చేరడం చాలా కష్టం.

ప్రభుత్వం కూడా "వర్గీకరణ లేని రిజర్వేషన్" విధానం మార్చు చేసి, ప్రతి బీసీ ఉపవర్గానికి తగిన ప్రాతినిధ్యం, స్థానిక సంస్థల నుంచే అవకాశాలు రాజకీయ శిక్షణ, ఆర్థిక సహాయం ఇవన్నీ కలిపి ఒక సమగ్ర ప్రణాళిక రూపొందించాలి. చిన్న రాష్ట్రాలు ఏర్పడితే బహుజనులకు అధికారం వస్తుందని అంటేష్కర్ చెప్పినది సత్యమే. కానీ అధికారం సత్యంగా జజనుల వద్దకు రావాలంటే, బహుజనులలోని అత్యంత వెనుకబడిన వర్గాలకు ముందుగా హక్కులు, అవకాశాలు ఇన్నాలి. లేకపోతే, రాష్ట్రం చిన్నదైనా, అధికారం మాత్రం కొద్దిమందికే పరిమితం అవుతుంది. తెలంగాణ సాధనలో కష్టపడిన బీసీ, ఎంబీపీ, నిమ్న కులాలు నిజమైన రాజకీయ ప్రాతినిధ్యం పొందే రోజు రాకపోతే, మనం అంబేడ్కర్ కలలలోని సమానత్వ రాజ్యానికి కా చాలా దూరంలోనే ఉన్నట్టే. ఇక రాజకీయ పార్టీలు ప్రజలకు సమాన హక్కులు కల్పించడానికి చట్టసభల్లో పోటీని కులాలకు, జనాభా శాతానికి సరిపడని రాజకీయ ప్రాతినిధ్యం ప్రధాన పదవులు పరిమిత కులాలకే కేంద్రీకృతం కావడం బీసీల అవసరాలకు సరిపోయే విధానాలు రూపకల్పన కాకపోవడం.. బీసీలను కేవలం ఓటు బ్యాంకులుగా చూడడం.

మంత్రివర్గంలో ముఖ్య పదవుల్లో బీసీలకు నిర్దిష్ట శాతం రెజర్వేషన్ కల్పించాలి. బీసీ వర్గాల నుండి యువ నాయకులను శిక్షణ ఇచ్చి, రాజకీయాల్లో ప్రోత్సహించాలి. దీనుల కోసం ప్రత్యేక రాజకీయ వేదికలు, సంఘాలు బలపడాలి. బీసీలు తమ ఓటు శక్తిని వ్యూహాత్మకంగా వినియోగిస్తేనే సమన్యాయం సాధ్యం చిన్న రాష్ట్రాల స్వప్నం ప్రజలకు పరిపాలనలో సౌలభ్యం, స్థానిక సమస్యల పరిష్కారం రాజకీయ సమన్యాయం ఇంకా ఇంకా అందలేదు. జనాభా శాతానికి తగిడ ప్రాతినిధ్యం లేకపోతే చిన్న రాష్ట్రం అనే రూపకల్పన కూడా అసమానతలనే కొనసాగిస్తుంది. కాబట్టి చిన్న రాష్ట్రాల విజయాన్ని కొలిచే ప్రమాణం అందులోని ప్రతి వర్గానికి, ముఖ్యంగా బీసీలకు, రాజకీయ న్యాయం ఎంతవరకు జరిగిందనే దానిపైనే ఆధారపడి ఉంటుంది. చిన్న రాష్ట్రం విజయాన్ని కొలిచే అసలు ప్రమాణం –అందులోని ప్రతి వర్గానికి, ముఖ్యంగా బీసీలకు, తగిన రాజకీయ అందించడంలో కొంతవరకు సఫలమైంది. కానీ బీసీలకు నిజమైన ప్రాధాన్యం లభించిందా లేదా అన్నదే. అది సాధ్యమన్నాలంటే, వీసీ సమాజం ఐక్యంగా, వ్యూహాత్మకంగా ముందుకు రావాల్సిందే.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు

**- తెలంగాణ ఉద్యమకారుల జేపీసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి**




**హైదరాబాద్, వెలుతురు నవంబర్ 02:**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తెలంగాణ ఉద్యమకారుల జేపీసీ మద్దతు ప్రకటించినట్లు జేపీసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. ఈ మేరకు ఉద్యమకారుల జేపీసీ చీఫ్ అడ్వయిజర్, ఎమ్మెల్సీ ఎం. కోదండరామ్ కు ఉద్యమకారుల జేపీసీ ప్రతినిధులు ఆదివారం లేఖను అందజేశారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మతవాద బీజేపీ, దోపిడీదారు బీఆర్ఎస్ లను ఓడించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్ ఇస్తామన్న వాగ్దానాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు, కళాకారులకు, అమరులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కోతి మాధవి రెడ్డి, భోగి పద్మ, గుండమళ్ల శ్రీనివాస్, అనుముల రవీందర్, మోత్కూరు మల్లేష్, షేక్ ఫక్రుద్దీన్, గండమళ్ల శ్రీనివాస్, లింగంపల్లి మురళి, డి. వెంకటలక్ష్మి, గంధమాల యాదగిరి, చిలుక శారధ, కాలంగి లలిత, పి.జయక్రిష్ణ, గంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

## కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాకే, స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలి

**- బీసీ కుల సంఘాల జేపీసీ డిమాండ్**

**- లేనిపక్షంలో రాష్ట్రాన్ని మరో నేపాల్ లాగ మారుస్తామని హెచ్చరిక.**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా ఎన్నికలకు పోతే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని బీసీ విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ అనంతుల రామ్మూర్తి గౌడ్ మరియు ఎంబీసీ విద్యార్థి యువజన జేఏసీ చైర్మన్ బడే సాహెబ్ హెచ్చరించారు. ఆదివారం నాడు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కుల సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయ ఆర్ నారగోని గారు మరియు జేఏసీ కన్వీనర్లు రాజారామ్ యాదవ్ బోళ్ల కరుణాకర్ ముదిరాజ్ మేకపోతుల నరేందర్ గౌడ్ ,రాచాల యుగంధర్ గౌడ్, గుజ్జసత్యం, అల్లంపల్లి రామకోటిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేశాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని లేనిపక్షంలో రాష్ట్రాన్ని మరో నేపాల్ లాగా మారుస్తామని హెచ్చరించారు. 42 శాతం శాతం రిజర్వేషన్లు సాధించాక అంతటితో ఆగేది లేదని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి బీసీలకుకులగనన,చట్టసభల్లో రిజర్వేషన్లు తదితర అంశాలను కూడా దేశవ్యాప్త ఉద్యమంగా తీసుకెళ్లి సాధించేవరకు పోరాటం ఆగదని సూచించారు. త్వరలో అన్ని విద్యార్థి యోజన ఉద్యోగ ప్రజా సంఘాలు కలుపుకొని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో బీసీల యుద్ధభేరి నిర్వహిస్తామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల నాయకులు ఆయిల్ వెంకన్న గౌడ్ పద్మశాలి సంఘం నరేందర్ కార్మిక విభాగం మణికంఠ న్యాయవాదుల విభాగం శ్రీధర్ జాగృతి బిసి విభాగం ఎల్బీనగర్ రామకోటి మహిళా నాయకురాలు లక్ష్మి లతా లతా సింగ్ మంజుల మరియు ఓయూజేసీ నాయకుడు డాక్టర్ సాంబశివ గౌడ్ బీసీ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాజేందర, రాజ్ కుమార్, పులుసు జీవన్ అనంతుల అజయ్ పులుసు కిరణ్ రేఖ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమమే ధ్యేయంగా.. అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రజా పాలనను ఆశీర్వదించండి..

**- జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్... టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.**



**కూకట్ పల్లి నవంబర్ 2 వెలుతురు:**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ను గెలిపించాలని, నవీన్ యాదవ్ కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరుతూ ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగ పక్షాన ఉంటుందన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, మహిళా సోదరిమనులకు ఉచిత బస్సు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత సన్నబియ్యం, 200 యూనిట్స్ ఉచిత కరంట్, 500 రూపాయలకె ఉచిత గ్యాస్ నిరుద్యోగులకు 80000 ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలకు ఇంటింటికి అందుతున్నాయని రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మోసిన్, మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ కుమార్ గౌడ్, రూపేష్, మొహమ్మద్ సర్దర్, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, కమిటీ సభ్యులు నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.

## మెర్సీ మార్గరెట్ యుద్ధకాలపు శోకగీతం పుస్తకావిష్కరణ

**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
హైదరాబాద్ రవీంద్రభారతిలో రచయిత మెర్సీ మార్గరెట్ రచించిన యుద్ధకాలపు శోకగీతం (దీర్ఘ కవిత) పుస్తకావిష్కరణ సభ జరిగింది. కవి యాకూబ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన కవి, విమర్శకుడు సీనియర్ జర్నలిస్ట్ సతీష్ చందర్ పుస్తకాన్నిఆవిష్కరించి తొలి ప్రతిని రచయిత్రి తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా సతీష్ చందర్ మాట్లాడుతూ కవులకు వేరే పేర్లు ఉన్నట్టే గన్నులకి యుద్ధాలకు పేర్లు ఉంటాయి అని ఈ కవయిత్రి గుర్తించిందని, యుద్ధం అనేక రూపాలుగా మారుతూ వస్తుందని, రాజ్యాల కోసం మొదలై శాంతి కోసం కూడా యుద్ధాలు చేసే పరిస్తితికి పాలకులు చేరుకున్నారని అన్నారు. మెర్సీ రాసిన ఈ కవిత్వం ఆ యుద్ధంలో నష్ట పోతున్న అమ్మల, పిల్లల గాథ, అమ్మల రోదన పిల్లల మాంసాల మధ్య తిరుగుతూ యుద్ధం వద్దు అంటూ కవిత్వంతో శోక గీతం పాడుతూ రోదిస్తుంది,. మనల్ని తనతో శోక గీతానికి కోరస్ పాడటానికి పిలిచిందని అన్నారు. ఆచార్య సి.కాశీం మాట్లాడుతూ మెర్సీ ముందు మూడు కవిత్వ సంపుటాలు




వేసిందని, ఆ కవితల్లో ఏ కవిత తీసుకున్నా యుద్ధమే కనిపిస్తుందని, ఈ కవయిత్రి మాటలు మనుషులకు ఎంత ప్రాణపదమో తెలుసనీ, మాటలు మాయమవుతున్న మనుషుల నుంచి యుద్ధ బీభత్సం గురించి మాట్లాడండి అని వేడుకుంటుంది. సున్నితత్వాన్ని కూడా యుద్ధ తలపోతల ప్రతిఘటనకి వాడుకుందని, కవిత్వం ఎందుకు రాయాలో ఎవరి పక్షాన నిలబడాలో తెలిసిన కవయిత్రి మెర్సీ అని కొనియాడారు. ఎ.కె. ప్రభాకర్ ప్రభాకర్ యుద్ధకాలంలో మనుషుల స్థితిని చూసి నిజమైన బాధ్యత కలిగిన కవి ఎవరు ఊరుకోరని, దుఃఖం కవిత్వం చేయగలిగిన ఈ కవయిత్రి, కవిత్వం రాసేప్పుడు ఒకలా నిజ జీవితంలో ఒకలా ఉందదని, తల్లుల రోదనలను, పిల్లల మాంసపు ముద్దలను గట్టిగా హత్తుకుని రోదిస్తుందని అన్నారు. మానవ సంవేదనలు కవిత్వం చేయటంలో ఎప్పుడూ వెనక్కి వెళ్ళదని మళ్ళోసారి మనకు భరోసాగా నిలిచిందని అన్నారు. మెర్సీ మార్గరెట్ మాట్లాడుతూ యుద్ధకాలపు శోకగీతం ఆవిష్కరణ కోసం ప్రేమగా వచ్చిన ప్రతిఒక్కరికి, పుస్తకాన్ని ప్రచురించిన 'ఎన్నెలపిట్ట పబ్లికేషన్స్', శేషుకి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రంలో డా. ఎస్. చంద్రయ్య, సారంగీ వ్యవస్థాపకుడు ఖాజా అఫ్రిది, కవులు, రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన రెండు కుటుంబాలకు సమ్మిగౌడ్ ఫౌండేషన్ చేయూత

**- లకావత్ ఈర్య, శంకర్ ల మరణం బాధాకరం**

**- సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్**

**- ఈర్య కుటుంబాన్ని పరామర్శించి 75 కేజీల బియ్యం, నెలసరి నిత్యవసర వస్తువులు, శంకర్ కుటుంబానికి రూ., 4000/- అందజేసిన సమ్మి గౌడ్**






**కేసముద్రం వెలుతురు నవంబర్ 02:**
కేసముద్రం మండలం పెద్దమోరి తండాకు చెందిన లకావత్ మంగమ్మ భర్త లకావత్ ఈర్య ,లకావత్ శంకర్ లు ఇటీవల అకాల మరణం చెందడంతో విషయం తెలిసిన వెంటనే సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య ఈర్య కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి ఈర్య చిత్ర పటం వద్ద నివాళులర్పించి, అదేవిధంగా లకావత్తు శంకర్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపి, వారి ఇరువురి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం ఈర్య కుటుంబానికి 75 కేజీల బియ్యం నెలసరి నిత్యవసర వస్తువులను,లకావత్ శంకర్ కుటుంబానికి రూ.4,000 ఆర్థిక సహాయం అందజేశారు చిలువేరు సమ్మయ్య గౌడ్.. సమ్మిగౌడ్ తనకున్న దానిలో కేసముద్రం మండలం లో ఇలాంటి ఎన్నో భీద కుటుంబాలకు అండగా నిలుస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పిస్తున్న సందర్భాలను తండా వాసులు గుర్తు చేస్తూ స్సమ్మిగౌడ్ సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో గుగులోత్ హుస్సేన్ నాయక్, లక్ష్మణ్ నాయక్,మాజీ %వీుజ% బాలునాయక్, డోజర్ వెంకన్న,వెంకన్న,రెడ్యా, శ్రీను,శంకర్ ,ప్రవీణ్, యాకూబ్,కంటిపూడి అరుణ్,అందే గురువయ్య, బండారి ప్రభాకర్,శీలం యాకన్న, ఉదయ్ కుమార్, గంధసిరి నరేష్,యాకన్న, మంగ్యా ,నరేష్,ప్రసాద్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే డా మురళీ నాయక్

**కేసముద్రం వెలుతురు నవంబర్ 02:**
కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో హరిహర గార్డెన్ నందు గోపాల వెంకట్ రెడ్డి – దేవేంద్ర,మంకు చంద్రా రెడ్డి నిర్మల ల కుమార్తె కుమారుడు తిలక్ రెడ్డి –మేఘన రెడ్డి ల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన మహబూబాబాద్ శాసనసభ్యులు డా భూక్యా మురళీ నాయక్ నాయక్. వివాహం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, ఇది రెండు కుటుంబాలను ఒక్కటిగా కలిపే పవిత్ర బంధమని పేర్కొన్నారు. వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర



విశ్వాసం, ప్రేమ, సమన్వయం వంటి విలువలను పాటించి, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. అదనంగా, సమాజంలో వివాహ వ్యవస్థ యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేస్తూ, కుటుంబ బంధాలను మరింత బలపరచడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్,యాదగిరి,గోపాల శ్రీనివాస్ రెడ్డి,రాజా నాయక్ పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ నిదర్శనం.

**- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఎం గెలిస్తే ప్రతి గ్రామం కేరళ అవుతుంది.**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 02**

కమ్యూనిస్టులకు అధికారం ఇస్తే అభివృద్ధి ఎలా ఉంటుందో కేరళ రాష్ట్రంలో నిరూపించి చూపామని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన శాఖ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై జహంగీర్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సిపిఎం నేతృత్వంలో అధికారంలో ఉన్న ఎల్.డి.ఎఫ్ ప్రభుత్వం 64 వేల పేద కుటుంబాలను గుర్తించి విద్య, వైద్యం మౌళిక సదుపాయాలు అందించి తీవ్ర పేదరికన్ని జయించి దేశంలోనే అగ్రస్థానంలో కేరళ ప్రభుత్వం నిలిచిందని అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేశం ముందు సంగర్వంగా ప్రకటించిందని బీజేపీ అధికారం ఉన్న భారతదేశం బంగ్లాదేశ్ కన్నా కింది స్థాయికి వెళ్లిందని ఇదే కమ్యూనిస్టులకు–బీజేపీకి ఉన్న తేడా అని అన్నారు. అందుకే తాత్కాలిక తాయిలాలు




కాకుండా శాశ్వతంగా ప్రజలు సర్వతో ముఖాభివృద్ధి చెందడం కోసం కృషి చేస్తుందని అన్నారు. ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజలను మోసం చేసి అమలుకాని హామీలిచ్చి ఆర్థిక వ్యవస్థను చిన్నా భిన్నం చేస్తున్న బూర్జవా పాలకులకు ఇది చెంప పెట్టు లాంటిదని అన్నారు. నిత్యం ప్రజల పక్షాన నిలిచే కమ్యూనిస్టులను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతీ గ్రామం ఓ కేరళలా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూరెళ్ళ నర్సింహా చారి, శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్, నాయకులు, బర్ల బాబురావు, కర్రే బాలయ్య, పున్న దత్తద్రి, ఆవనగంటి స్వామి, కన్నెబోయిన రాజలింగం, తాటిపాముల నవీన్, అంకేం నాగరాజు, అవనగంటి హరీష్, తాటిపాముల మహేష్,బిక్షం, చెన్ను స్వామి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధితో..మహిళలు ఆర్థికంగా ఎదగాలి...

**- కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్..**

**కూకట్ పల్లి నవంబర్ 2 వెలుతురు:**
మహిళలు కుట్టు శిక్షణతో స్వయం ఉపాధిని పొందడంతో పాటు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు. హెూప్ అఫ్ హంగర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు స్వయం ఉపాధి కల్పించాలనే ఆశయంతో ప్రాజెక్ట్ నారీ తేజం పేరుతో మొదటి దశలో భాగంగా అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఇరవై మంది నిరుపేద మహిళలకు మూడు నెలల పాటు కుట్టు మిషన్ (స్టిచింగ్) నైపుణ్య శిక్షణ కోర్సును నేర్పించారు. కోర్సు పూర్తిచేసుకున్న మహిళలకు కార్పొరేటర్ చేతులమీదుగా ఆదివారం టైలరింగ్ శిక్షణ ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ శిక్షణ కోర్సును విజయవంతంగా పూర్తిచేసుకున్న మహిళలందరు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. డివిజన్ లోని పేద ప్రజలకు సేవ చేస్తున్న హెూప్ ఆఫ్ హంగర్ సంస్థ




వ్యవస్థాపకురాలు ఆలేఖ్య కు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ లో పేద మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని అటువంటి వారికి అండగా నిలుస్తూ ప్రాజెక్ట్ నారీ తేజంలో భాగంగా నిరుపేద మహిళలకు కుట్టు మిషన్ ట్రైనింగ్ ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్న హెూప్ ఆఫ్ హాంగర్ బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రవి కిరణ్, మీరయ్య, ఇందిరరాణి, హైమావతి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న చెట్లు తొలగింపు.

**- సొంత ఖర్చులతో పనిచేయించిన మనసున్న మహానుభావులు.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 02**



లక్ష్మాపురం నుండి రామన్నపేటకు వెళ్ళు దారిలో చెట్లు మూసుకుపోయి తరచూ ఆక్సిడెంట్ లు జరిగి కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతున్న విధానాన్ని చూసి గ్రామ మిత్రులు పొట్ట శ్రీను, బద్దం లింగస్వామి,కునూరు కాటంరాజు,బత్తిని ఆంజనేయులు, కలిమేర రాజు, సందుల నరేష్ లు సొంత నిధులతో చెట్లను తొలగిస్తున్న వారికి గ్రామం తర్వాత అభినందనలు ఇలా ముందుకు వచ్చి గ్రామా అభివృద్ధి లో యువకులు పాల్గొనాలి. అని మనసారా కోరుకుంటున్నాము.



## ఈ పురస్కారం గ్రామీణ విలేకరులకు అంకితం

- ప్రఖ్యాత పాత్రికేయుడు వల్లీశ్వర్
- నిజామాబాద్ లో అమృతలత పురస్కారాల ప్రదానం



**నిజామాబాద్ వెలుతురు నవంబర్ 02:**
తనకు లభించిన జీవన సాఫల్య పురస్కారాన్ని గ్రామీణ విలేకరులకు, విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు ప్రఖ్యాత పాత్రికేయుడు గుండు వల్లీశ్వర్ ప్రకటించారు. నిజామాబాద్ శివారులోని మామిడిపల్లిలో ఆదివారం వివిధ రంగాల ప్రముఖులకు అమృతలత పురస్కారాలు ప్రదానం చేశారు. జర్నలిజం విభాగంలో వల్లీశ్వర్ కు జీవన సాఫల్య పురస్కారాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిజం వృత్తి పట్ల నిబద్ధతతో పాటు ప్రకృతి, పర్యావరణం పట్ల ప్రేమ, సమాజం పట్ల చింతన కారణంగానే ఇలాంటి పురస్కారాలకు తనను ఎంపిక చేసినట్లు భావిస్తున్నానన్నారు. వార్తలు, కథనాల ద్వారా సామాజిక, సాంస్కృతిక వికాసానికి కృషి చేశానన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ అక్షర యజ్ఞం సాగించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. ఐదు దశాబ్దాల పాత్రికేయ ప్రస్థానంలో తనకంటూ ఒక గుర్తింపును పొందగలిగానని తెలిపారు. తనకు లభించిన పురస్కారాన్ని గ్రామీణ విలేకరులకు, జర్నలిజం విద్యార్థులకు అంకితం చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ సందర్భంగా వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షులు రాణా ప్రతాప్ , ఆర్మూర్ కు సబంధించిన జర్నలిస్టులు రాజేందర్, మోహన్ వల్లీశ్వర్ ను సన్మానించారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామన్నపేట వెలుతురు న్యూస్ నవంబర్ 02**
మండల పరిధిలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన నల్ల కిష్టయ్య శనివారం రోజు సాయంత్రం అకాల మరణం చెందగా యువ నాయకులు గర్దాస్ విక్రమ్ స్థానిక నాయకులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.

## జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ కు అఖిలేష్ ఎంపిక...





**కరీంనగర్ వెలుతురు నవంబర్ 02:**
కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ హైస్కూల్లో చదువుతున్న గాండ్ల అఖిలేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ గేమ్ సెలక్షన్లో ఎంపికయ్యారు. ఫుట్ బాల్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో సెలెక్ట్ చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సెలక్షన్ లో ఫుట్ బాల్ ఆడారు. ఎవరైతే చాకచక్యంగా గోల్ చేసి ప్రతిభ కనబరిచిన వారిని సెలెక్ట్ చేశారు. అందులో భాగంగానే అఖిలేష్ ను సెలెక్ట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తర్వాత జోనల్ లెవెల్ సెలక్షన్స్ ఉంటాయని అక్కడ ఎవరైతే ప్రతిభను కనబరుస్తారో వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఫెడరేషన్ సభ్యులు చెప్పారు. సెలెక్ట్ అయిన ప్లేయర్స్ ని ఫెడరేషన్ సభ్యులు అభినందించారు.


## రాజస్థాన్ లో ఘోర రోడ్డు ప్రమాదం...
# 18 మంది దుర్మరణం

- ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టిన యాత్రికుల టెంపో ట్రావెలర్
- ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి
- మరో ఆరుగురికి తీవ్ర గాయాలు, ఆసుపత్రికి తరలింపు
- ప్రమాదంపై రాజస్థాన్ ముఖ్యమంత్రి దిగ్భ్రాంతి

**జోధ్‌పూర్ వెలుతురు నవంబర్ 02:**
రాజస్థాన్‌లో ఆదివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. జోధ్‌పూర్ జిల్లాలో యాత్రికులతో వెళుతున్న ఓ టెంపో ట్రావెలర్, రోడ్డు పక్కన ఆగి ఉన్న ట్రక్కును బలంగా ఢీకొట్టింది. ఈ దుర్ఘటనలో 18 మంది అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జోధ్‌పూర్‌లోని సుర్‌సాగర్ ప్రాంతానికి చెందిన కొందరు యాత్రికులు బికనీర్ జిల్లాలోని కొలాయత్ జాతరకు వెళ్లి టెంపో ట్రావెలర్‌లో తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో ఫలోడి సబ్-డివిజన్‌లోని మటోడా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో వాహనం అతివేగంతో ఉన్నట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. తెల్లవారుజామున వెలుతురు తక్కువగా ఉండటంతో డ్రైవర్ రోడ్డు పక్కన నిలిపి ఉంచిన ట్రక్కును గమనించలేకపోయి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ప్రమాదం ఎంత తీవ్రంగా ఉందంటే, టెంపో ట్రావెలర్ ముందు భాగం పూర్తిగా నుజ్జునుజ్జయింది. సమాచారం అందుకున్న వెంటనే స్థానికులు, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. మృతులను గుర్తించి, వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ దుర్ఘటనపై రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ఫలోడిలోని మటోడా ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం అత్యంత విషాదకరం, హృదయ విదారకం. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి. గాయపడిన వారందరికీ మెరుగైన చికిత్స అందించాలని జిల్లా పరిపాలన అధికారులను ఆదేశించాను. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాను" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు రెండు వాహనాలకు మెకానికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

## పేదింటి యువకుడి ప్రాణాలు కాపాడిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

- తన సొంత డబ్బు రూ.12,50,000/- లతో యువకునికి కార్పొరేట్ వైద్యం
- కామినేని ఆసుపత్రిలో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించిన రాజ్ గోపాల్ రెడ్డి
- రాజగోపాల్ రెడ్డి చేసిన సహాయానికి జీవితాంతం రుణపడి ఉంటామంటున్న కుటుంబ సభ్యులు
- హర్షం వ్యక్తం చేస్తున్న మునుగోడు నియోజకవర్గ ప్రజలు





**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 02:**
మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామానికి చెందిన నిరుపేద యువకుడు నెల్లి గణేష్(26) గత కొద్ది కాలంగా కిడ్నీ సంబంధిత సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు.. కిడ్నీలు దెబ్బతిన్నాయని కిడ్నీ మారిస్తే కానీ బ్రతకడని డాక్టర్లు చెప్పారు.. కిడ్నీ మార్పిడి చికిత్సకు లక్షల రూపాయలు ఖర్చవుతాయని కూడా చెప్పారు.. తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలు అంత డబ్బు తమ దగ్గర లేకపోవడంతో భగవంతునిపై భారం వేసి రోజులు వెలదీస్తున్నారు.. నెల్లి గణేష్ ఆరోగ్యం రోజురోజుకు క్షీణిస్తుండడంతో విషయాన్ని స్థానిక నాయకులు మునుగోడు శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు.. వెంటనే తన వ్యక్తిగత సిబ్బందిని ఆసుపత్రికి పంపించి కిడ్నీ మార్పిడి చికిత్స చేయడానికి కావలసిన ఏర్పాటు చూడాలని ఆదేశించారు... 12. 50 లక్షల రూపాయలను కామినేని ఆసుపత్రికి చెల్లించి గణేష్ కు కిడ్నీ మార్పిడి చికిత్స చేయించారు.. చికిత్స అనంతరం ఆదివారం రోజున కామినేని ఆసుపత్రికి వెళ్లి గణేష్ బాగోగులు తెలుసుకున్నారు.. గణేష్ కుటుంబ సభ్యులకు నేనున్నాను మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చారు.. తన కుమారునికి సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించి కార్పొరేట్ వైద్యం అందించిన రాజగోపాల్ రెడ్డి కి గణేష్ తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరించారు.. నా కుమారునికి పునర్జన్మ ప్రసాదించావన్నారు నెల్లి గణేష్ కు సొంత ఖర్చులతో కిడ్నీ మార్పిడి చికిత్స చేయించడంతో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉదార స్వభావానికి సహాయం చేసే గుణానికి నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు...

## రాజ్ గోపాల్ రెడ్డి కి తాను కట్టుకుంటున్న ఇందిరమ్మ ఇంటిని చూపిస్తూ మురిసిపోయిన బుర్ర రాములమ్మ

- మీ వల్లే ఇల్లు కట్టుకుంటున్నానని చెబుతున్న రాములమ్మ కండ్ల లో ఆనందం, మాటల్లో ఆత్మీయత
- తాను నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి రాజ్ గోపాల్ రెడ్డి ని తీసుకెళ్లిన రాములమ్మ





**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 02:**
చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం గ్రామానికి వెళ్లిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి కి అనుకోని అతిది ఎదురొచ్చి మరి తన ఇంటికి తీసుకెళ్ళింది. మొదటి విడత జాబితాలో ఇందిరమ్మ ఇల్లు మంజూరైన బుర్ర రాములమ్మ తనకున్న స్థలంలో ఇంటిని నిర్మించుకుంటుంది. ఇప్పటికే మూడు విడతలుగా 400000 రూపాయలు రాములమ్మకు ప్రభుత్వం నుండి అందాయి. ఇంటి నిర్మాణ పనులు కొన సాగుతున్నాయి. తాను మీ వల్లే ఇల్లు కట్టుకుంటున్నానని నా ఇంటికి మీరు రావాలని ఆనందంతో ఆత్మీయతతో అభిమానంతో పిలిచింది రాములమ్మ పిలవగానే క్షణం ఆలస్యం చేయకుండా నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇంటికి వెళ్లి ఇంటిని పరిశీలించి, ఎన్ని బిల్లులు వచ్చాయి ఎంత ఖర్చయిందని వివరాలు అడిగి తెలుసుకున్నారు. మీరు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించకపోతే నేను సొంత ఇల్లు కట్టుకోలేక పోయేదానినని మీ వల్లే ఈరోజు ఇల్లు కట్టుకుంటున్నారని మురిసిపోయింది.. రాములమ్మ మురిసిపోతూ చెబుతున్న మాటలు విన్న రాజ్ గోపాల్ రెడ్డి మీ ఇంటి నిర్మాణం పూర్తవడానికి రెండు లక్షలు పంపిస్తానని మాట ఇచ్చాడు. అక్కడే ఉన్న స్థానిక నాయకులను రాములమ్మ ఇల్లు పూర్తయ్యే వరకు చూడాలని అదేశించారు...

## విత్తనోత్పత్తి ముసాయిదా చట్టంపై డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో సెక్రటేరియట్ లో సమావేశమైన మంత్రి తుమ్మల

**గత 3 నెలలుగా వివిధ స్టేక్ హోల్డర్లతో సమావేశమై ఈ చట్టాన్ని రూపొందించిన కమిటీ**



**హైదరాబాద్ వెలుతురు నవంబర్ 02:**
ఆదివారం సెక్రటేరియట్ లో తెలంగాణ విత్తన ముసాయిదా చట్టం-2025 పై, డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమై, డ్రాఫ్ట్ కమిటీ ప్రతిపాదించిన 'ముసాయిదా చట్టం విధివిధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక అవసరం అనీ, వ్యవసాయం / ఉద్యానవనంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రావడం వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని, విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 అమలులో పలు లోపాలు ఉండటంతో విత్తన సంస్థలు చట్టంలోని బాలహీనతను దుర్వినియోగం చేస్తున్నాయని, దానిని అధిగమించేందుకు వీలుగా డ్రాఫ్ట్ కమిటీ వేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భముగా డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు ప్రతిస్పందిస్తూ ప్రస్తుత విత్తన చట్టాల వివరాలు, వాటిలో ఉన్న లోపాలు, తద్వారా రైతులు ఏవిధంగా నష్టపోతున్నారు అని వివరించడం జరిగింది. ఆ వివరాలు చూసుకొన్నట్లైతే
ప్రస్తుతము అములులో ఉన్న విత్తన చట్టం, 1966.

1. నోటి పై చేసిన వంగడాలకు మాత్రము వర్తిస్తుంది.
2. విత్తనోత్పత్తి పై చట్టపరంగా ఎటువంటి నియంత్రణ లేదు.
3. విత్తన రకాలు మరియు హైబ్రిడ్ల రిజిస్ట్రేషన్ తప్పని సరికాదు.
4. ధరల నియంత్రణ మరియు ధరల స్థిరీకరణకు అధికారము లేకపోవడం.
5. రైతులు పండించిన పంటలో నాణ్యత లేని విత్తనముల సరఫరా చేయబడటం మూలంగా పంట నష్టము వాటిల్లినప్పుడు త్వరితగతిన పరిష్కరించి, ఆ విధంగా సరఫరా చేసిన కంపెనీ నుండి నష్టపరిహారం పొందు వీలు లేక పోవడం.
6. ప్రత్యేక పరిస్థితులలో విత్తన పంటలు వేసి విత్తన ఉత్పత్తిలో ఒప్పందం కుదుర్చుకున్న విధంగా కాకుండా ఉల్లంఘించినట్లైతే ఆ విత్తన రైతులకు తగు నష్టపరిహారం ఇప్పించే వీలులేక పోవడం.
7. విత్తన ఉత్పత్తి మరియు పంపిణీకి సంబంధిచిన అనుబంధ అంశాల పై నియంత్రణ అవకాశాలు లేవు.
8. పచ్చిరొట్ట విత్తనాలు చట్ట పరిధిలో లేక పోవడము.
9. చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులు లేదా సంస్థల పై తీసుకోనే చర్యలు లేదా విధించే శిక్షలు కఠినతరంగా లేకపోవడం మొదలగు పై అంశములను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత విత్తన చట్టం ను ముసాయిదా 2025 రూపొందించడం జరిగిందని సభ్యులు వివరించారు.

ఐతే ప్రస్తుత ముసాయిదా తెలంగాణలో విత్తన ఉత్పత్తికి సంబంధించి తయారు చేయడం జరిగిందని, ఇందులో ప్రధానంగా విత్తన రైతుల హక్కులు, సంక్షేమం కాపాడడం, రైతు-కంపెనీ ఒప్పందాల్లో న్యాయం, నాసిరకం విత్తనాల వల్ల నష్టం కలిగిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చట్టం, పారదర్శకత, భాద్యత, నియంత్రణలను బలోపేతం చేయడం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ, నిల్వ ప్రోత్సాహం వంటి అంశాలను చేర్చినట్లు, మొత్తం 8 ఆద్యాయాలు, 32 సెక్షన్లు పొందుపర్చినట్లు తెలియజేసారు. విత్తనోత్పత్తికి సంబంధించి ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, విత్తన ఉత్పత్తి నియంత్రణ, పర్యవేక్షణ మరియు వివాదపరిష్కారాలు ఇందులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అంతే గాక విత్తన రైతుల సంక్షేమం కోసం విత్తన రైతులకు క్రెడిట్ పెంచి ఇవ్వడం, విత్తనోత్పత్తిపై సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం, సీడ్ కో ఆపరేటివ్ లు మరియు కమ్యూటి సీడ్ బ్యాంకులకు ఆర్థిక సహాయం లాంటి విషయాలు కూడా పొందుపర్చడం జరిగిందని తెలిపారు. విత్తన ఉత్పత్తి నియంత్రణ కోసం రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతి, రైతు, ఆర్గనైజర్, కంపెనీ మధ్య త్రి పక్ష ఒప్పందం, కంపెనీలు విత్తన ప్రోగ్రాం సమర్పించడం తప్పని సరి చేయడం చెల్లింపులో 2/3 భాగం సరఫరా కాలంలో మిగతా భాగం GOI తరవాత 30 రోజుల్లో చెల్లించే విధంగా మరియు రిజిస్ట్రేషన్ కు నిర్దిష్ట కాల పరిమితి విధించడం లాంటివి ఉన్నాయి.

ఈ సందర్భమున డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు వారి అభిప్రాయాలను మంత్రివర్యులకు తెలియచేసారు. పిమ్మట మంత్రి వర్యులు మాట్లాడుతూ 'ప్రస్తుతం చట్టంలో ఉన్న అన్నీ నిబంధనలను, విత్తన కంపెనీల నియంత్రణలో ఉన్న సాధ్య సాధ్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని అమలు చేయడం ప్రస్తుత కర్తవ్యం అనీ, కేవలం విత్తనోత్పత్తికే పరిమితం కాకుండా విత్తనం కొన్న ప్రతీరైతుకు, పంట నష్టపోయిన సందర్భములో న్యాయం జరిగే విధంగా చూడడం మన తక్షణ భాధ్యత అని దీనికి ప్రస్తుత చట్ట పరిధిలో ఉన్న అన్నీ అవకాశాలు పరిశీలించాల్సిందిగా సూచించారు. అదే విధంగా ఒక ప్రక్క చట్ట బద్ధంగా వ్యవహరిస్తూ, నాణ్యమైన విత్తనోత్పత్తి చేస్తూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూన్న కంపెనీలకు ప్రోతహిస్తూ, అదే సమయంలో రాత్రికి రాత్రే, పుట్టుకొస్తు %=డణ ఖీుఎఅశ్రీఱఅవం% లేకుండా సంవత్సరానికో కొత్తరకాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరించే విధంగా చూడాలి అని, వీటిని నియంత్రించే విధంగా ముసాయిదా రూపకల్పన జరగాలని ఆకాంక్షించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు దేశంలో మొట్ట మొదటి సారి ప్రత్తి విత్తన చట్టం తీసుకువచ్చి రూ 1800/- గా ఉన్న బిటి ప్రత్తి ప్యాకెట్ ధర రూ 650/- కు తీసుకువచ్చామని తర్వాత దేశవ్యాప్తంగా ప్రత్తి ప్యాకెట్ల ధర నియంత్రణ ఆరంభమైందని గుర్తు చేశారు. ప్రస్తుత చట్టం ముసాయిదా కూడా అవసరమైతే కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తీసుకొచ్చే చట్టం, అమలులో ఉన్న చట్టాలకు అనుబంధంగా మాత్రమే తీసుకువస్తున్నమని, ప్రస్తుత చట్టం లేని అంశాలను మరియు పరిహారం చెల్లింపు వంటి వాటిపై దృష్టి సారించాలని, న్యాయ సమీక్షను నిలబడే విధంగా పటిష్టంగా రూపొందించాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డాం.. బి. గోపి ఐఏఎస్, సీడ్ కార్పొరేషన్ చైర్మన్ అన్వేష్ రెడ్డి, అడ్వకేట్ సునీల్ కుమార్, సీడ్ డైరెక్టర్ ఎం.వి నగేష్ కుమార్, ఈడి శ రామాంజినేయులు, శ్రీనివాస్ రెడ్డి, పాలసీ నిపుణులు డి. నరసింహారెడ్డి, కే. శివ ప్రసాద్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచకప్ మనదే.. చరిత్ర సృష్టించిన భారత అమ్మాయిలు

అడుగుపెట్టిన భారత్.. ఫైనల్‌లోనూ మరుపురాని ప్రదర్శన చేసింది. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 298 పరుగులు చేసింది. ఓపెనర్ షెఫాలీ వర్మ (87బీ 78 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), ఆల్‌రౌండర్ దీప్తి శర్మ (58బీ 58 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), స్మృతి మంధాన (45బీ 58 బంతుల్లో 8 ఫోర్లు) రాణించడంతో దక్షిణాఫ్రికాకు భారత్ భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం 299 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన సౌతాఫ్రికా 45.3 ఓవర్లలో 246 పరుగులకు పరిమితం అయింది. కెప్టెన్ లారా వోల్వార్ట్ (101) ఒంటరి పోరాటం చేసింది. అనెరి డెర్క్‌సెన్ (35), తజ్మిన్ బ్రిట్స్ (23), సునె లూస్ (25) పరుగులు చేశారు. భారత బౌలర్లలో దీప్తి శర్మ 5, షఫాలీ వర్మ 2, శ్రీ చరణి ఒక్కో వికెట్ తీశారు.

**బౌలింగ్‌లోనూ అదరగొట్టిన దీప్తి శర్మ, షెఫాలీ..**

భారీ లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికాకు తొలి వికెట్‌కు 51 పరుగులు చేసింది. తజ్మిన్‌తో కలిసి కెప్టెన్ లారా మంచి భాగస్వామ్యాన్ని నెలకొల్పింది. అయితే 9.3 ఓవర్ల వద్ద పరుగు తీసే క్రమంలో అమన్‌జోత్ కౌర్ అద్భుతమైన త్రోతో తజ్మిన్ రనౌట్‌గా వెనుదిరిగింది. అనంతరం వచ్చిన అన్నెకె బోష్‌ను శ్రీ చరణి బోల్తా కొట్టించింది. 62 పరుగుల వద్ద ఎల్బీగా వికెట్ల ముందు దొరకబుచ్చుకుంది. దీంతో దక్షిణాఫ్రికా స్వల్ప తేడాతో రెండు వికెట్లు కోల్పోవడంతో ఒత్తిడిలోకి వెళ్లింది. అయితే సునె లూస్‌తో జట్టు కట్టిన వోల్వార్ట్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది. ఈ క్రమంలో 114 పరుగుల వద్ద షఫాలీ బౌలింగ్‌లో సునె (25: 31 బంతుల్లో 4 ఫోర్లు) ఔటైయింది. స్వల్ప తేడాతో మారిజానె కాప్ (4)ను సైతం షఫాలీ వర్మ ఔట్ చేసింది. 23వ ఓవర్ తొలి బంతికి రిచా ఘోష్‌కు క్యాచ్ ఇచ్చి కాప్ వెనుదిరిగింది. దీంతో ఆ జట్టు కష్టాల్లోకి జారుకుంది. ఆ తర్వాత వచ్చిన సినాలో జఫ్తా (16) దీప్తి బౌలింగ్‌లో ఔటైంది. దీంతో ఆ జట్టు 148 పరుగులకు సగం వికెట్లు కోల్పోయి తీవ్ర ఒత్తిడిలోకి జారుకుంది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్నెరి (35: 37 ఒక ఫోర్, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. లారా, అన్నెరి కలిసి ఆరో వికెట్‌కు 61 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో 39.3 ఓవర్ల వద్ద దీప్తి బౌలింగ్‌లో అన్నెరి బౌల్డ్ అయింది. మరోవైపు 96 బంతుల్లో కెప్టెన్ లారా శతకం చేసింది. అనంతరం వోల్వార్ట్ దీప్తి బౌలింగ్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగింది. దీంతో దక్షిణాఫ్రికా ఓటమి ఖరారైంది. అనంతరం మరో 26 పరుగులు చేసి సౌతాఫ్రికా చివరి మూడు వికెట్లు కోల్పోయి 246 పరుగులకు ఆలౌటైంది.

**షెఫాలీ, దీప్తి దూకుడు..**

ఓపెనర్లు మంధాన, షెఫాలీ ఆరంభం నుంచి నిలకడగా ఆడి భారత్‌కు శుభారంభం అందించారు. హాఫ్ సెంచరీ ముంగిట స్మృతి ఔటైంది. దీంతో తొలి వికెట్‌కు 104 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అదే ఓవర్‌లో షెఫాలీ అర్ధ శతకం (49 బంతుల్లో) అందుకుంది. తర్వాత జెమీమాతో ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించింది షెఫాలీ. సెంచరీ దిశగా సాగుతున్న ఆమెను అయబొంగా వెనక్కి పంపింది. కాసేపటికే జెమీమా కూడా పెవిలియన్ చేరింది. ఈ దశలో దీప్తి, హర్మన్‌ప్రీత్ కౌర్ నాలుగో వికెట్‌కు 52 పరుగుల భాగస్వామ్యం అందించారు. మ్లాబా బౌలింగ్‌లో కౌర్ క్లీన్‌బౌల్డ్ అయింది. అమన్‌జ్యోత్‌ను డి క్లెర్క్ ఔట్ చేసింది. దూకుడుగా ఆడిన రిచా ఘోష్ అయబొంగా వేసిన 49 ఓవర్‌లో ఔట్ కాగా.. ఇన్నింగ్స్ ఆఖరి బంతికి దీప్తి రనౌటైంది. రిచా ఘోష్ (34బీ 24 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లు) దూకుడుగా ఆడింది. జెమీమా రోడ్రిగ్స్ (24), హర్మన్‌ప్రీత్ కౌర్ (20), అమన్‌జ్యోత్ కౌర్ (12) పరుగులు చేశారు. దక్షిణాఫ్రికా బౌలర్లలో అయబొంగా ఖాకా 3, మ్లాబా, క్లో ట్రయాన్, నడిన్ డి క్లెర్క్ ఒక్కో వికెట్ తీశారు.

# కండ్లు బాగుంటే ఏ పనైనా చేసుకోవచ్చు, ఇంకో 10 సంవత్సరాలు బతకొచ్చు



ఎవరు అధైర్య పడొద్దు కంటి సమస్యతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికి ఆపరేషన్ చేయిస్తా

కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి భరోసా

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో మున్సిపాలిటీ కేంద్రాలలో ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ

ఇప్పటికే 9 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 పందికి కంటి పరీక్షలు నిర్వహించి 1330 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి

ఆదివారం రోజున చౌటుప్పల్ మండలం లోని అన్ని గ్రామాల ప్రజలకు 10 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**చౌటుప్పల్ వెలుతురు నవంబర్ 02:**

మునుగోడు నియోజకవర్గంలోని ప్రజలు ఏ ఒక్కరు కూడా కంటి సమస్యతో బాధపడొద్దని తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాలకు శ్రీకారం చుట్టారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి జనవరి 19, 2025 న మొదలైన ఈ ఉచిత కంటి వైద్య శిబిరాల నిర్వహణ నిర్విరామంగా నియోజకవర్గంలో కొనసాగుతోంది...

మొదటి విడత రెండో విడత ఉచిత కంటి వైద్య శిబిరాలను మునుగోడు మండల కేంద్రంలో నిర్వహించగా, మూడవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మున్సిపాలిటీలో నాలుగవ కంటి వైద్య శిబిరం నాంపల్లి మండల కేంద్రంలో ఐదవ కంటి వైద్య శిబిరం మర్రిగూడ మండల కేంద్రంలో ఆరవ ఉచిత కంటి వైద్య శిబిరం చండూరు మండలంలోని బంగారుగడ్డ గ్రామంలో, ఏడవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గట్టుపల్ మండల కేంద్రంలో, ఎనిమిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నారాయణపూర్ మండల కేంద్రంలో, తొమ్మిదవ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీలో నిర్వహించారు... ఈ తొమ్మిది ఉచిత కంటి వైద్య శిబిరాలలో 6618 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1330 మందికి సక్సెస్ ఫుల్ గా కంటి ఆపరేషన్లు పూర్తి చేయించారు..

ఆదివారం రోజున పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని చౌటుప్పల్ మండలం లక్కారం గ్రామంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో జ్యోతి ప్రజ్వలన చేసి తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రారంభించారు... ఆరు కౌంటర్లలో కంటి పరీక్షల నిర్వహణ సరళిని పరిశీలించి కంటి సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు నేనున్నానని భరోసా ఇచ్చారు... అనంతరం కంటి పరీక్షలకు చేయించుకోవడానికి వచ్చినవారికి స్వయంగా భోజనం వడ్డించారు..కండ్లు చూయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కూడా కల్పించారు



ఈ ఉచిత కంటి వైద్య శిబిరాలను ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ నిర్వహిస్తోంది... ఈ పదవ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సక్సెస్ఫుల్గా నిర్వహించడానికి స్థానిక నాయకులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అభిమానులు గత వారం రోజులుగా గ్రామాలలో ప్రచారం చేస్తూ కంటి సమస్యతో బాధపడుతున్న వారిని గుర్తించి ఉచిత వైద్య శిబిరానికి తీసుకువచ్చి కంటి పరీక్షలు చేయించి ఆపరేషన్కు సెలెక్ట్ అయిన వారిని హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రికి పంపించడానికి పక్కా ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించారు...





